
నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
సోమవారం
3-3-2025
పేజీలు 6


# నేడు ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు



విశాఖపట్నం, మార్చి 2, మేజర్‌న్యూస్

శ్రీకాకుళం - విజయనగరం - విశాఖపట్నం ఉపాధ్యాయుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నిక ఓట్ల లెక్కింపు సోమవారం జరగనుంది. ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించిన పోలింగ్ జరిగింది. ఆంధ్ర యూనివర్సిటీ (ఎయూ) ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలో సోమవారం ఉదయం 8 గంటల నుండి ఓట్ల లెక్కింపు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలియజేశారు. ఓట్ల లెక్కింపు కారణంగా సోమవారం ఆంధ్ర యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163 ఉదయం 6 గంటల నుండి అమలు లో ఉంటుందని తెలిపారు. ఈ ప్రాంతాల్లో 4 గురు, అంతకన్నా ఎక్కువ మంది గుంపుగా తిరుగుటం కానీ కర్రలు, ఇటిక మొదలైన వాటిని పట్టుకొని తిరుగుట కానీ నిషేధించినట్లు పేర్కొన్నారు. ఓట్లు లెక్కింపు కార్యక్రమం పూర్తయ్యే వరకు ఈ నిషేధం అమల్లో ఉంటుందని వివరించారు. గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు, సభలు నిర్వహించుట కూడా అనుమతిలేదని స్పష్టం చేశారు. ఆంధ్ర యూనివర్సిటీ నందు ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగం నందు పోలీస్ వారిచే మూడు అంచల భద్రత వలయం ద్వారా భద్రతా ఏర్పాట్లు నిర్వహించు చుననందున కౌంటింగ్ ఏజెంట్‌లు ఉదయం 6.30గం.లకే కౌంటింగ్ కేంద్రంకు వారికి జారీ చేయబడిన గుర్తింపు కార్డులతో హాజరి వారికి కేటాయించబడిన స్థానంలలో కూర్చున వలసినదిగా కోరారు.

# రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ గుర్తింపు రద్దు

**2020లో రుషికొండ బీచ్‌కు బ్లూఫ్లాగ్ గుర్తింపు -బీచ్ నిర్వహణ అధ్వానంగా మారడంతో ఎఫ్ఈఈకి కొందరు ఫిర్యాదు -గుర్తింపు రద్దు కావడంతో జెండాలను కిందికి దించేసిన అధికారులు**



2 లో

# రెవెన్యూ నయా దందా?





2 లో

**ఆక్రమణలను ప్రోత్సహిస్తున్న రెవెన్యూ అధికారులు -నిరుపేదలకు ఒక న్యాయం, రెవెన్యూ ఉద్యోగస్తులకు మరొక న్యాయమా? -వీఆర్వో కుటుంబ సభ్యుని ఆక్రమణలను తొలగించని అధికారులు -ఆక్రమణను సక్రమం చేసేందుకు గట్టి ప్రయత్నం -ప్రభుత్వ భూమి అక్రమణల్లో రెవెన్యూ ఉద్యోగుల పాత్ర**

# ఘనంగా అమ్మవారి జాతర ప్రారంభం

## బారులు తీరిన భక్తులు





చీపురుపల్లి, మార్చి 2, మేజర్‌న్యూస్

ఉత్తరాంధ్ర కల్పవల్లి, చీపురుపల్లి గ్రామదేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి 27వ జాతర తెల్లవారు జామున నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, కార్యనిర్వహణ అధికారి బీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో జాతర ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఆది వారం వేకువ జామున ఒంటిగంట నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన క్యూ లైన్లు వద్ద తోపులాటలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ప్రత్యేకించి ఉచిత దర్శనం, రూ.పది, 20, 50, 100 రూపాయల దర్శనం టికెట్లను భక్తులు విరివిగా కొనుగోలు చేసుకున్నారు. ఉచిత దర్శనానికి సంబంధించిన క్యూ లైన్‌లో కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో అత్యవసర చికిత్స కోసం ప్రత్యేక వైద్య శిబిరంతో పాటు, శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పోలీస్ సిబ్బందికి సంబంధించిన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా జాతర ప్రాంగణంలో అందుబాటులో త్రాగునీటి సౌకర్యాలను ఏర్పాటు చేశారు. సాయంత్రం భారీ ఎత్తున ప్రభలు ఊరేగింపు నిర్వహించారు. చీపురుపల్లి మూడు రోడ్ల కూడలి నుండి ట్రాఫిక్ నియంత్రణ చేస్తూ వాహనాల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మిగతా 2లో

## 20 ఎకరాల విస్తీర్ణంలో కాలి బూడిదైన

# కాఫీ, మిరియాల పంట

**నష్ట పోయిన రైతులనుప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి : దారెల సర్పంచ్, టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండురంగస్వామి**



2 లో

# జనసేన పార్టీలో చేరిన ఇనకోటి కొండలరావు



విశాఖపట్నం, మార్చి 2, మేజర్‌న్యూస్

దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతులమీదుగా ఇనకోటి కొండలరావు జనసేన పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ జనసేన పార్టీ కండువా వేసి సాధారంగా పార్టీలో ఆహ్వానించారు. సుమారు 500 మంది అభిమానులతో ర్యాలీగా వచ్చి పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సేవా దృక్పథం, గౌరవ పెద్దలు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌పై అభిమానంతో పార్టీలో చేరానని కొండలరావు ఈ సందర్భంగా తెలిపారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సమచిత స్థానం ఉంటుందని సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో వరహాల నాయుడు, రమణారెడ్డి, చిన్నమ్మ మిగతా 2లో

# పోలీసుల అదుపులో బైక్ రేసర్లు



2 లో

# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా చేపట్టాలి

**రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి.. జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఉద్బోధ**

పార్వతీపురం, మార్చి 2, మేజర్‌న్యూస్



జిల్లావ్యాప్తంగా ఈ నెల 17నుంచి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ విద్యా శాఖాధికారులను ఆదేశించారు. శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం కావాలని, ప్రతి ఏడాది వలే ఈ ఏడాది కూడా రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణపై డీఈఓ, ఎంఈఓలు, హెచ్‌ఎంలతో ఆదివారం కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలకు ఇంకా 15 రోజులే గడువు ఉన్నందున, విద్యార్థులు బాగా చదువుకునేలా ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని అన్నారు. రాత్రివేళల్లో విద్యార్థులు మిగతా 2లో

## పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

చదువుకున్నదీ, లేనిది పరిశీలించాలని సూచించారు. పల్లె నిద్రలో కొందరు విద్యార్థులు కొన్ని సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్నట్లు గమనించడం జరిగిందని, అటువంటి విద్యార్థులందరూ సబ్జెక్టుపై మంచి పట్టు సాధించేలా తీర్చిదిద్దాలని ఆదేశించారు. విద్యార్థులందరూ ఒకేలా ఉండరని, వారికి అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాలని కలెక్టర్ ఉద్బోధించారు. విద్యార్థుల పెర్ఫార్మన్స్ ఆధారంగా వారికి తగిన బోధన చేయాలని, సీ,డీ గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేకంగా బోధించాలని తెలిపారు. పరీక్షలకు కొద్ది సమయం ఉన్నందున అందుకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు. క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌లతో మోడల్ పాఠాలను తయారీ చేసి, ఉత్తమ బోధన చేయాలని కలెక్టర్ హితవు పలికారు. జిల్లాలో మార్చి 17నుంచి 31వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు ఉదయం 9.30గం.ల నుంచి మధ్యాహ్నం 12.45 గం.ల వరకు జరుగుతాయని అన్నారు. జిల్లావ్యాప్తంగా 10,455 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్న నేపథ్యంలో ప్రతి పరీక్షా కేంద్రంలో పక్కా ఏర్పాట్లు చేసి పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా అన్ని మౌళిక వసతులు కల్పించాలని అన్నారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. వేసవి దృష్ట్యా పరీక్షా కేంద్రాలలో తాగునీరు ఏర్పాటుచేయాలని, అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షను అమలు చేయాలని,ఎస్కార్ట్, పోలీసు బందోబస్తు ఏర్పాటుచేసుకోవాలని విద్యా శాఖ అధికారులకు తెలిపారు. ఈ చరవాణి సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి ఎన్.తిరుపతి నాయుడు, మండల విద్యాశాఖాధికారులు, ప్రధాన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ నయా దందా?

అనకాపల్లి, మార్చి 2, మేజర్‌న్యూస్

రెవెన్యూ శాఖలో నయా దందా వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన రెవెన్యూ ఉద్యోగులే సాక్షాత్తూ ఆక్రమణల పర్వం కొనసాగించడం విశేషం. ఆక్రమణల తొలగింపులో నిరుపేదలకు ఒక న్యాయం, రెవెన్యూ ఉద్యోగస్తులకు మరొక న్యాయం ఉంటుందని సదరు శాఖ ఉద్యోగస్తులే ఋజువుచేస్తున్నారు. గ్రామ రెవెన్యూ సహాయకుల స్థాయి నుంచి తహసీల్దార్, రెవెన్యూ డివిజనల్ అధికారి స్థాయి వరకు ఈ అక్రమ సంపాదనలో ఇమిడి ఉండడం విశేషంగా ప్రజలు చెప్పుకుంటున్నారు. మండలంలోని సుందరయ్యపేట పంచాయతీ అచ్చియ్యపేట గ్రామంలోని సర్వే నంబర్ 511 లో ఏర్పాటు చేసిన జగనన్న కాలని లేఔట్లో మండల స్థాయిలో రెవెన్యూ ఉద్యోగి చేతివాటం ప్రదర్శించారు. గ్రామ రెవెన్యూ ఉద్యోగస్తుని కుటుంబ సభ్యుని పేరిట ఒక పట్టా సృష్టించి అక్రమ నిర్మాణాన్ని చేపడుతున్నారు. అంతేనా సెంటున్నర స్థలంలో కట్టాల్సిన నిర్మాణం మనల్ని ఎవడు అడుగుతారులే అన్న మూర?త్వంతో ఏకంగా ఐదు సెంట్ల స్థలంలో నిర్మాణం చేసేసారు. ఒక పక్క గెడ్డ, మరొక పక్క జగనన్న కాలని రహదారిని ఆక్రమించి నిర్మించడం విశేషం. ఇటీవల తహసీల్దార్ విజయ కుమార్ పర్యవేక్షణలో ఆక్రమణల తొలగింపు సమయంలో ఇంత పెద్ద భవనం రెవెన్యూ ఉద్యోగస్తుల కళ్లకు కనిపించకపోవడం, దీని పక్కనే నిరుపేద మహిళ రేకుల షెడ్ నిర్మాణం తొలగించడం చర్చనీయాంశంగా మారింది. లక్షల్లో రెవెన్యూ ఉద్యోగస్తులకు మామూళ్లు ఇచ్చి ఇటువంటి అక్రమ నిర్మాణాన్ని సక్రమం చేసేందుకు మండల స్థాయిలోని ఉన్నత అధికారి ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం. సదరు రెవెన్యూ ఉద్యోగి కుటుంబ సభ్యునిది కోటపాడు మండలమనే విషయం వెలుగులోకి రావడంతో ఆఘమేఘాలపై విద్యుత్ కనెక్షన్ కోసం గ్రామ కార్యదర్శి ఎన్ఓసీ కోసం ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది. అలాగే సదరు అక్రమ భవనానికి సున్నం వేసి గృహ ప్రవేశం చేస్తే సక్రమం ఎలా అవుతుందో సదరు శాఖ అధికారులే చెప్పాల్సి ఉంది. సొంత శాఖ కుటుంబ సభ్యునిధి అని చెప్పగానే ఉన్నతాధికారులు కూడా మౌనం పాటించడం వెనుక ఆంతర్యాన్ని జిల్లా కలెక్టర్ దృష్టి సారించి బాహ్యప్రపంచానికి తెలియజేయాల్సి ఉందని పలువురు, వామపక్ష నేతలు ప్రజా ప్రతినిధులు అంటున్నారు.

## భారీ బందోబస్తు మధ్య ఘనంగా అమ్మవారి జాతర ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

పార్కింగ్ స్థలాలను భక్తులకు అందుబాటులో ఉంచారు. డిఎస్పీ ఎస్ రాఘవులు పర్యవేక్షణలో సుమారు 540 మంది పోలీస్ సిబ్బంది జాతరలో పటిష్ట బందోబస్తును నిర్వహించారు.

**అమ్మవారిని దర్శించుకున్న జెడ్పీ చైర్మన్, తదితరులు..**

శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి జాతర సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కుటుంబసభ్యులతో కలసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, కార్యనిర్వహణ అధికారి, అర్చక బృందం ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అదే విధముగా మాజీ ఎంపీ చంద్రశేఖర్ కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకున్నారు. జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, శ్రీనివాసరావు దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. కాగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అమ్మవారిని దర్శించుకున్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు.

## జనసేన పార్టీలో చేరిన ఇనకోటి కొండలరావు

(మొదటి పేజీ తరువాయి)

నాయుడుతో పాటు పలువురు కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో సౌత్ జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివప్రసాద్ రెడ్డి, 32 వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు, 32వ వార్డు అధ్యక్షులు అర్జున్, సీనియర్ నాయకులు వేణు, తిరుపతి రావు నాయకులు పాల్గొన్నారు.

## రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ గుర్తింపు రద్దు

విశాఖపట్నం, మార్చి 2, మేజర్‌న్యూస్

రుషికొండ బీచ్ అత్యంత ప్రతిష్ఠాత్మకమైన బ్లూఫ్లాగ్ గుర్తింపును కోల్పోయింది. రుషికొండ వద్ద 600 మీటర్ల తీర ప్రాంతాన్ని బ్లూఫాగ్ బీచ్‌గా ధ్రువీకరిస్తూ 2020లో డెన్మార్క్‌కు చెందిన ఫౌండేషన్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ (ఎఫ్ఈఈ) సంస్థ సర్టిఫికెట్ అందించింది. అయితే, కొంతకాలంగా ఇక్కడి బీచ్‌లోకి శునకాలు రావడం, సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, వ్యర్థాలు పేరుకుపోవడం, మూత్రశాలలు, దుస్తులు మార్చుకునే గదులు అధ్వానంగా తయారుకావడం, నడక మార్గాలు దెబ్బతిన్న విషయాన్ని గుర్తించిన కొందరు ఫొటోలతో ఎఫ్ఈఈ సంస్థకు గత నెల 13న ఫిర్యాదు చేశారు. దీనిని తీవ్రంగా పరిగణించిన సంస్థ రుషికొండ బీచ్‌కు బ్లూ ఫాగ్ గుర్తింపును రద్దు చేసింది. దీంతో పర్యాటక శాఖ అధికారులు నిన్న తీరం లోని జెండాలను కిందికి దించేశారు. కాగా, ఏడాది క్రితం వరకు బీచ్‌ను నిర్వహణను చూసుకున్న సంస్థ నిర్వహణ ఒప్పందం ముగియడంతో తప్పుకుంది.

## సైన్స్ డే పోటీలలో జ్యోతిబా పూలె పాటశాల విద్యార్థినికి జిల్లా స్థాయిలో మొదటి బహుమతి

లక్కవరపుకోట, మార్చి 2, మేజర్ న్యూస్



మండలములోని జమ్మదేవిపేట కేంద్రంగా నడపబడుతున్న మహాత్మా జ్యోతి బా పూలె బి సి బాలికల పాఠశాల 9 వ తరగతి విద్యార్థిని కసిరెడ్డి కీర్తన నేషనల్ సైన్స్ డే 2025 సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన ఎంపవరిం గ్ ఇండియన్ యూత్ ఫర్ గ్లోబెల్ లీడర్ షిప్ ఇన్ సైన్స్ అండ్ ఇన్నోవేషన్ ఫర్ వికసిత్ భారత్ సెమినార్‌లో పాల్గొని మొదటి బహుమతి అందుకుందని ప్రిన్సిపాల్ యూ విజయకుమార్ పాత్రో తెలిపారు విద్యార్థినిని అలాగే గైడ్ చేసిన టీచర్ లంకా కళ్యాణి ని అభినందించారు.

## ఆమదాలవలస నియోజకవర్గ మాజీ సైనిక సంక్షేమ సేవా సంఘం ప్రమాణ స్వీకారం

ఆమదాలవలస, మార్చి 2, మేజర్ న్యూస్



ఆమదాలవలస నియోజకవర్గ మాజీ సైనిక సంక్షేమ సేవా సంఘ అధ్యక్షునిగా ఆదివారం తాంద్ర జనార్ధనరావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమాన్ని సంఘ ఫౌండర్ సూర అవతారం గెలిచిన ప్యానెల్ చే ప్రమాణ స్వీకారం చేయించారు.ప్యానెల్ లో అధ్యక్షులుగా తాంద్ర జనార్ధన రావు, ఉపాధ్యక్షులుగా పేడాడ సూర్యారావు, జనరల్ సెక్రటరీ గా నానుపాత్రుని రామారావు, కోఆర్డినేటర్ గా పొన్నాడ శ్రీనివాసరావు, కోశాధికారి గా బొడ్డేపల్లి శ్రీనివాసరావు ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ ప్యానెల్ లో గెలిచిన వారు తమ ముఖ్య అజెండా గా ఆమదాలవలస లో మాజీ సైనికుల కమ్యూనిటీ హాల్ ను కట్టించడమే ప్రధాన లక్ష్యం గా పేర్కొన్నారు. ఆమదాలవలస లో మాజీ సైనికులకు వీర నారీమణులకు ఎటువంటి కష్టం వచ్చినా తాము ఉంటామని సభలో ఉన్న వారికి భరోషా ఇచ్చారు. అలానే ఎప్పటి లానే డిస్ట్రిక్ట్ ఎక్స్ సర్వీస్ మెన్ ఫెడరేషన్ శ్రీకాకుళం నకు ఆఫిలియేషన్ కంటిన్యూ చేస్తామని సభలో తెలియజేశారు. కార్యక్రమంలో జామి రమణయ్య, బగ్రి సంజీవ రావు, డిస్ట్రిక్ట్ ఎక్స్ సర్వీస్ మెన్ ఫెడరేషన్ శ్రీకాకుళం ప్రెసిడెంట్ పూర్ణచంద్రరావు కటకం, అన్నెపు మురళీధర రావు, సనపల సత్యనారాయణ, పప్పల రాజారావు, పేడాడ కృష్ణారావు, జి. కృష్ణారావు, జి. రాజారావు, కె. గోపాలరావు, ఆర్. నీలం నాయుడు, ఎల్. బాబ్జి, కూన శ్రీనివాసరావు, కూన జగన్నాధం, లింగుభేరి రామరావు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో భక్తులతో నిత్యం అరకులోయ కోలాహలం



అరకులోయ, మార్చి 2, మేజర్ న్యూస్:

రాబోయే రోజుల్లో అరకులోయ భక్తులతో నిత్యం కోలాహలంగా ఉంటుందన్న అభిప్రాయాన్ని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి,ఏపీ ఎస్ ఆర్ టి సి విజయనగరం రీజనల్ చైర్మన్ ఎస్. దొన్నుదొర వ్యక్తం చేశారు.ప్రముఖ పర్యాటక కేంద్రం అరకులోయలో ఆర్యవైశ్యులు నిర్మిస్తున్న శ్రీ వాసవీ కనకాపరమేశ్వరి దేవి ఆలయ నిర్మాణానికి ఆయన ఆదివారం శంకుస్థాపన చేశారు.కసింకోట వాస్తవ్యులు,ఆగమ పండితులు ఆంధ్రప్రదేశ్ అర్చక ఎగ్జామినర్ శ్రీ రేజేటి శ్రీరామచార్యులు పర్యవేక్షణలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం అమ్మవారి ఆలయ నిర్మాణానికి వేద పండితులమంత్రోచరణల మధ్య శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా టిడిపి నేత,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆర్టీసీ విజయనగరం రీజనల్ చైర్మన్ ఎస్.దొన్నుదొర మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఆర్యవైశ్యులు కొలిచే శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం నిర్మిస్తే ఈ ప్రాంతంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుందన్నారు.ఓ పక్క కలియుగ దైవం శ్రీ వెంకన్న, మరో వంక సంతోషిమాత దేవాలయాలతో పాటు శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం,ఈ ఆలయాలకు అతి చెరువలో శివపార్వతులు, షిరిడి సాయి ఆలయాలు ఉండడం భక్తులు అదృష్టంగా భావించాలని ఆయన చెప్పారు.శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ నిర్మాణంలో తనను భాగస్వామ్యం చేసిన ఆర్యవైశ్యులకు రుణపడి ఉంటానని ఆయన తెలిపారు. అమ్మవారి దేవాలయ నిర్మాణానికి పూనుకున్న ఆర్యవైశ్యులకు శాంతి, సంపద, రక్షణ శ్రీ వాసవీ మాత ఆశీస్సులు మెండుగా లభిస్తాయని ఎస్. దొన్నుదొర పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెదలబుడు మేజరు పంచాయతీ సర్పంచ్ పెట్టెలి. దాసుబాబు,ఎంపీటీసీ ఎల్బీ.భీమరాజు, తెలుగుదేశం పార్టీ మండలశాఖ అధ్యక్షుడు శెట్టి.బాబురావు,పద్మాపురం మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ మహాదేవ్, శ్రీ వేంకటశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సమర్ధి.రఘునాథ్,టిడిపి నాయకులు పొద్దు.అమ్మన్న, కిల్లో.నాగరాజు,పాడి చందు,శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ నిర్మాణ దాతలు కొల్లా.రమేష్ బాబు,కాపుగంటి. కృష్ణారావు, కాపుగంటి.హరి,కాపుగంటి.సర్వదేవుళ్ళు, దేవభక్తుల.వెంకట్రావు, రంగా,కొల్లా.ప్రసాద్, ప్రకాశరావు,సింహాచలం నాయుడు,మందారపు నరసింగరావు,(బుజ్జి) ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకుడు చిట్టిబాబు, అర్చకులు వఝుల గణేష్, బాలగణేష్,భక్తులు,గిరిజనులు,వర్తకులు, ప్రభుత్వ ఉద్యోగులు,టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో బైక్ రేసర్లు

విశాఖపట్నం, మార్చి 3, మేజర్‌న్యూస్

రోడ్డుపై అది వేగంగా ద్విచక్ర వాహనాలు నడుపుతూ తోటి వాహనదారులను ఆందోళన గురి చేస్తున్న వారిని బైక్ రేసింగ్ లు పాల్పడుతున్న వారిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు ఈస్ట్ ఏసిపి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆదివారం మూడో పట్టణ పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు 38 బైక్లను అదుపులోకి తీసుకున్నామని వీరిపై పలు సెక్షన్లో కేసులు నమోదు చేశామని చెప్పారు. సోమవారం కోర్టులో ప్రవేశపెడతావని ఆయన తెలిపారు. రోడ్డుపై సైలెన్సర్లు మార్చి తో పాటు వేగంగా వాహనాలు నడుపుతూ తోటి వాహందారులను ఇబ్బందులకు గురి చేస్తున్న వీరిని తమ పోలీసులు చాక్షకంగా పట్టుకున్నారని చెప్పారు. 38 మంది రాసారులను వారి మోటార్ సైకిల్‌ను పట్టుకొని సీజ్ చేసామన్నారు.

## 20 ఎకరాల విస్తీర్ణంలో కాలి బూడిదైన ..

పాడేరు, మార్చి 2, మేజర్‌న్యూస్

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం దారెల పంచాయతీ పరిధిలో తలింబ గ్రామానికి ఆనుకొని ఉన్న కొండల్లో అక్కడి రైతులు సాగు చేస్తున్న కాఫీ మరియు మిరియాల తోటలు సుమారు 20 ఎకరాల్లో శనివారం రాత్రి అగ్నిప్రమాదం కారణంగా అగ్నికి ఆహుతి కావటంతో విషయం తెలుసుకుని హుటా హుటిన దారేలా సర్పంచ్ గ్రామానికి చేరుకొని కాలిపోయిన కాఫీ తోటలను ఆదివారం పరిశీలించారు .ఈ సందర్భంగా సర్పంచ్ టిడిపి డివిజన్ నాయకులు పాంగి. పాండురంగస్వామి మాట్లాడుతూ కాఫీ రైతుల భూమి సుమారు 20 ఎకరాలు కాఫీ, మిరియాల పంట బూడిదైందని 14000 వేలు కాఫీ మొక్కలు అలాగే సుమారు 4000 మిరియా మొక్కలు మంటల్లో కాలి బూడిద అయ్యాయని, చేతికి పంట అందే సమయంలో కాఫీ మొక్కలు మంటల్లో బూడిద కావడంతో రైతులు తీవ్ర ఆవేదనతో ఉన్నారని ఎవరు నిప్పు పెట్టారు అన్నది ఇంకా వెలుగులోకి రావాల్సి ఉన్నప్పటికీ కాఫీ రైతులకు తీవ్ర నష్టం జరిగిందని, కొత్తగా మొక్కలు వేసుకున్న ఐదు సంవత్సరాలు కాయవలసి ఉంటుందని కాఫీ వల్ల ఆధారపడి జీవిస్తున్న వీరి కుటుంబాలు రోడ్డు మీద పడ్డారని అరకు కాఫీ గా ఇప్పటికే ప్రపంచ స్థాయిలో ఖ్యాతి గాంచిందని కాఫీ రేటు పెరుగుతున్న ఈ తరుణంలో రైతుల కాఫీ మొక్కలు మంటల్లో కాలి బూడిద కావడంతో రైతులు ఆవేదన చెందుతున్నారని, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని, రైతులకు ఉచితంగా కాఫీ మొక్కలు, మిరియాలు మొక్కలు సరఫరా చేస్తూనే పంట నష్ట నివారణకు చర్యలు తీసుకోవాలని, ప్రతి రైతుకు ఆర్థికంగా భరోసా కల్పించాలని, రైతులకు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని దారెల సర్పంచ్ టీడీపీ డివిజన్ నాయకులు పాంగి. పాండురంగస్వామి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పీసా కమిటీ కార్యదర్శి సాధురం, విఆర్ఓ అజయ్ పడాల్, విఆర్ఏ లోహిత, టిడిపి నాయకులు కిలో. లైకాన్ ,చవితి గోపాలం, ఆనంద్, రైతులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీకి పుత్ర వియోగం

సంతబొమ్మాళి, మార్చి 2,మేజర్ న్యూస్ :



సంతబొమ్మాళి మండలం మాజీ ఎంపీపీ కర్రి కృష్ణవేణి, విష్ణు మూర్తి కుమారుడు కర్రి నాగిరెడ్డి (43) శనివారం రాత్రి మృతి చెందారు. కడుపులో నొప్పి వచ్చిందని కుటుంబ సభ్యులు పలాసలో ఒక ప్రయివేట్ ఆసుపత్రి కి చికిత్స కోసం తరలించారు. అయితే ఆసుపత్రి లో చికిత్స పొందుతూ అక్కడే తుది శ్వాస విడిచారు. మృతునికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు. మాజీ ఎంపీపీ కుమారుడు నాగిరెడ్డి అకాల మరణం తో నౌపడ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## వైకాపాను వీడి జనసేన పార్టీలో చేరిన సర్పంచ్ రౌతు

పూసపాటిరేగ, మార్చి 2, మేజర్ న్యూస్:

మండలంలోని పేరాపురం సర్పంచ్ రౌతు శ్రీరామ్మూర్తి అతని అనుచరులు వైకాపాను వీడి జనసేన పార్టీలో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి సమక్షంలో ఆదివారం చేరారు. భోగాపురం మండలంలోని ముంజేర్లో ఉన్న పార్టీ జనసేన కార్యాలయంలో వైకాపాకు చెందిన సర్పంచ్ రౌతు శ్రీరామ్మూర్తి



అతని అనుచరులు వెళ్లడంతో వారిని ఎమ్మెల్యే లోపం నాగ మాధవి సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువాలను ఒప్పుకున్నారు. గత కొంతకాలంగా వైకాపా పై అసంతృప్తిగా ఉన్న సర్పంచ్ రౌతు శ్రీరామ్మూర్తి పార్టీకి దూరంగా ఉంటూ వచ్చారు. చేరమని ఆ పార్టీకి చెందిన నాయకులు సర్పంచు శ్రీరామమూర్తి పై ఒత్తిడి తీసుకురావడంతో విధి లేని పరిస్థితుల్లో వైకాపాను వీడి జనసేన పార్టీలో శ్రీరామ్మూర్తి అతను అనుచరులు చేరారు. పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై వైకాపాను వీడి జనసేనలో చేరడం సంతోషంగా ఉందంటూ ఈ సందర్భంగా శ్రీరామ్మూర్తి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పతివాడ శ్రీనివాసరావు, అప్పలసూరి, వాళ్ల శ్రీరామ్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరసోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

### - రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, మార్చి 2, మేజర్ న్యూస్:



ఆదివారం నుంచి పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లింసోదర సోదరీమణులు అల్లా దయతో క్రమశిక్షణ, శాంతి, సహనం, దాన గుణంతో ఉపవాస దీక్షలు దిగ్విజయంగా సాగాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

## ఎంపీటీసీని పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర

మక్కువ , మార్చి 2, మేజర్ న్యూస్ :-

అనారోగ్యంతో బాధపడుతున్న మక్కువ మండలం, యర్రసామంత వలస ఎంపీటీసీ సామంతుల వెంకటిని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర



ఆదివారంనాడు పరామర్శించారు. కొంతకాలంగా ఎంపీటీసీ సామంత్ర వెంకటి అనారోగ్యంతో బాధపడు ఇంటి వద్దనే చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఇంటి వద్ద చికిత్స పొందుతూ విశ్రాంతి తీసుకుంటున్న ఎంపీటీసీని మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర తమ ఇంటికి వెళ్లి ఆయన్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర తో పాటు మక్కువ మండల జడ్పీటీసీ మావుడి శ్రీనివాసనాయుడు , మండల వైసీపీ అధ్యక్షులు మానవుడి రంగు నాయుడు , వైసీపీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు ఉన్నారు.

## వైఎస్ ఎంపీపీ అసిరయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ డిప్యూటీ సీఎం క్రిష్ణ దాస్



సారవకోట, మార్చి 2, మేజర్ న్యూస్:

రాజకీయ కురు వృద్ధుడు.... సీనియర్ కాపు సామాజిక వర్గం నాయకులు... మండల పరిషత్ వైఎస్ ఎంపీపీ.. ఎడ్ల అసిరయ్య మృతి పట్ల మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారులి. స్వయంగా ఆయన స్వగ్రామమైన అనుపురం వెళ్లి ఎడ్ల అసిరయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎడ్ల అసిరయ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు గుర్తు చేశారు. ఒక మంచి సీనియర్ నాయకుడి కోల్పోయామని అన్నారు. ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ గారులి , డిల్ డిఎ అధ్యక్షులు నక్కతులసీదాస్, సీనియర్ నాయకులు బాడాన క్రిష్ణా రావు, యాళ్ళ శ్యాం సుందర రావు, కొండాల బాబురావు, పారశెల్లి తేజేశ్వరరావు, ఇసా షన్ముఖరావు, , శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

## లొద్దలపేటలో ముగిసిన శ్రీ సీతారామా ఆలయ శతాబ్ది ఉత్సవాలు





ఆమదాలవలస రూరల్, మార్చి 2, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలం లొద్దలపేట గ్రామంలో మూడు రోజుల పాటు వైభవంగా జరిగిన శ్రీ సీతారామా ఆలయ శతాబ్ది ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఆదివారం శ్రీ సీతారామా లక్ష్మణ హన్మత్ సహిత విగ్రహాలను పెంట వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు ప్రతిష్టించారు. అనంతరం సీతారామా కళ్యాణ మహొత్సవం ఘనంగా జరిపించారు. లొద్దలపేట, పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి మూల విరాట్ లను దర్శించుకున్నారు. మూడు రోజుల పాటు అనేక పూజలను శాస్త్రోక్తంగా జరిపించడంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసి శతాబ్ది ఉత్సవాలను ముగించినట్లు శ్రీ సీతారామా ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం ఆలయం ఆవరణలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు నృత్యానికేతన్ చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్య, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. దీంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.

## సింహాచలంకు ఆసుపత్రిలో పింఛన్ పంపిణీ

ఆమదాలవలస రూరల్, మార్చి 2, మేజర్ న్యూస్

ఆమదాలవలస మండలం చీమలవలస గ్రామానికి చెందిన గురుగుబెల్లి సింహాచలంకు ఇటీవల బ్రెయిన్ పెరాలసిస్ కు గురై రిమ్స్ లో చికిత్స పొందుతున్నారు. ఆయనకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను ఆ సచివాలయ ఏఎన్ఎం అందించారు. అతని పెన్షన్ ను గ్రామ సచి వాలయం ఏఎన్ఎం పి లీలావతి శనివారం రిమ్స్ లో చికిత్స పొందుతున్న సింహాచలం కు అందజేశారు. ఇందుకు గాను కుటుంబ సభ్యులు లీలావతి సేవలను కొనియాడుతూ, తెలుగు దేశం లో కె ఆర్ కె పాలనను అభినందించారు.



# ముస్లింకాలనీలో చలివేంద్రం ప్రారంభం

**మునగపాక, మార్చి 3, మేజర్‌న్యూస్**



ఎండాకాలం రోడ్డున వెళ్లే ప్రజలకు మంచినీరు అందించి వారి దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని జీవీఎంసీ 27వ వార్డు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ గోలగాని వీరరావు (బుజ్జి) అన్నారు. ఆదివారం సీతంపేట రాజేంద్రనగర్ హిందూ ముస్లింకాలనీలో దివంగత బాషీర్ బాబు (బాబుల) జ్ఞాపకార్థం హిందూ ముస్లిం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వీరరావు ప్రారంభించి అందరికీ మజ్జిగ, మంచి నీరు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాలనీ పెద్దలు, యువత పాల్గొన్నారు.

## స్టేట్ గ్రామ రెవెన్యూ ఉద్యోగుల సంఘం యూనియన్ వైస్ ప్రెసిడెంట్‌కి
# మండల గ్రామ రెవెన్యూ అధికారులు వినతి పత్రం

**మునగపాక, మార్చి 3, మేజర్‌న్యూస్**



గ్రామ విఆర్ఓ ఉద్యోగులు ప్రభుత్వం చేపట్టబోయే రేషనలైజేషన్ కొరకు స్వాగతిస్తూ, వారికున్న ప్రధాన సమస్యలు అయిన విఆర్వోలకు గ్రేడ్ వన్ మరియు విఆర్వో గ్రేడ్ 2 లకు కామన్ డిడిఓగా తాసిల్దార్ నియమించాలని, రెండేసి సచివాలయాలు కాకుండా సచివాలయానికి రెండు, మూడు గ్రామాలు ఉంటాయి కావున ఒకటే సచివాలయానికి ఒక విఆర్ఓను నియమించాల్సింది గాను, అర్హత కలిగిన విఆర్వోలకు గ్రేడ్ 1, సీనియర్, జూనియర్ అసిస్టెంట్ గాను ప్రమోషన్ ఇప్పించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుటకు తెలుపియున్నారు. రేషనలైజేషన్‌లో సరైన నిర్ణయాలు తీసుకొని సమస్యలు పరిష్కరించకపోతే ప్రస్తుతం ఉన్న అడ్మినిస్ట్రేషన్ లోపం వలన అనగా లైన్ డిపార్ట్మెంట్ పనులు అనేకం తహసిల్దార్ ద్వారా మరోపక్క ఎంపీడీవో ద్వారా జివిఎస్‌డబ్ల్యుఎస్ రకరకాల సర్వేలు ఏకకాలంలో పూర్తి చేయాలని రెండు వైపులా నుండి ఒత్తిడి తీసుకురావడంతో వ్యవస్థ గందరగోళంనకు గురి అవుతున్నదని, లైన్ డిపార్ట్మెంట్ జీతాలు ఒక దగ్గర, సర్వీస్ రిజిస్టర్‌లు ఒక దగ్గర ఉండుట సమంజసం కాదు అని దాని వలన చాలామంది అనారోగ్యానికి, తీవ్ర ఒత్తిడికి గురై అవస్థలు పడుతున్నారని స్టేట్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ శంకర్రావు నకు వినతి పత్రం అందజేశారు పైన తెలిపిన వాటిని ఇటీవలే ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళడం జరిగింది అని, తప్పక ప్రభుత్వం రేషనలైజేషన్‌లో గ్రామ రెవెన్యూ అధికారులకు తగు న్యాయం చేస్తారని హామీ ఇచ్చారని, దీనిపై స్టేట్ లెవెల్ లో చర్చించి పరిష్కారం అయ్యేటట్లు చూస్తాం అని శంకరావు గ్రామ రెవెన్యూ అధికారులకు హామీ ఇచ్చారు. కే.రమేష్, బీవీ సత్యనారాయణ, ఈఎన్ఎస్ అప్పారావు, పి హిమబిందు సురేష్, అశోక్, మురళి, దేవి, జయకృష్ణ, కోటికన్నారావు పాల్గొన్నారు.

# కళాసాహితి ఆధ్వర్యంలో సాహిత్య సమావేశం

**భీమునిపట్నం, మార్చి 2, మేజర్‌న్యూస్**



కళాసాహితి ఆధ్వర్యంలో సాహిత్య సమావేశం ఆదివారం భీమిలీలో జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి రచయితలు కళాకారులు విచ్చేశారు. ఈ కార్యక్రమానికి కళాసాహితి అధ్యక్షుడు పొత్తురు రాజేంద్రప్రసాద్ వర్మ అధ్యక్షత వహించారు. రచయితల్లో సృజనాత్మక వెలికి తీయడానికి వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. కదా కవితా సంకలనాలు ప్రచురించి కొత్త రచయితలని ప్రోత్సా హిస్తామని అన్నారు. వెలిచేరు కదా వేదిక తరుపున కథలు పోటీ నిర్వహించి చంద్రశేఖర్ ఈ సమావేశంలో బహుమతులు అందించారు. రచయితలని సన్మానించారు. ప్రతి ఏటా కళాసాహితి తరుపున పోటీలు నిర్వహిస్తామని మన్నారు. సమావేశానికి ముందు దివంగత ఆడిదం సన్యాసిరాజు ఆత్మ శాంతికి 2 నిమిషాలు మౌనం పాటించారు. ఎం.కోటయ్య స్వాగతం పలుకగా ఎస్.జోగారావు వందన సమర్పణ చేశారు. కళాసాహితి తరుపున కాంటుభుక్త రామానాయుడు, పిట్టా సురేష్, మైళపల్లి లక్ష్మణ్ రావు, బులుసు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర దాసు తదితరులు మాట్లాడారు. రచయితలు నవులూరి వెంకటేశ్వర్లు అడపా రామకృష్ణ రెడ్డపరెడ్డి తదితరులు మాట్లాడారు.

# ఘనంగా కాశీ విశాలాక్షిల కళ్యాణం

**మునగపాక, మార్చి 3, మేజర్‌న్యూస్**



మండల కేంద్రమైన మునగపాక మెయిన్ రోడ్‌లో ప్రసిద్ధి చెందిన శ్రీ కాశీ విశాలాక్షి సహిత కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు సూరిశెట్టి రాము, వేగి సాయిబు నాయుడు, కాండ్రేగుల గణేష్, పెంటకోట చిన్న, పి.కిరణ్, సూరిశెట్టి చిన్న, కన్నబాబు, బొడ్డేడ రమణమూర్తి, సతీష్, అలంక నాగేష్ తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధనను బొడ్డేడ ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఆడారి అచ్చం నాయుడుఆడారి కాశి బాబు, కాండ్రేగుల జగన్, ఆడారి లక్ష్మణ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు గాజువాక హైస్కూలుకి కుర్చీలు వితరణ

**గాజువాక, మార్చి 2,మేజర్‌న్యూస్**



గాజువాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990–91లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు బిజేపి నాయకులు కరణంరెడ్డి నరసింగరావు, టిడిపి నాయకులు చట్టి గోపి కలసి 50 కుర్చీలను పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు విజయప్రశాంతికి అందజేశారు. ఆదివారం నాడు పూర్వ విద్యార్థులు కరణం రెడ్డి నరసింగరావు, చట్టి గోపి తదితరులు గాజువాక హైస్కూల్‌కి వెళ్లి ప్రధానోపాధ్యాయరాలకు కుర్చీలను వితరణ చేశారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ తల్లి తండ్రులు తరువాత గురువులు దైవ సమానులు అని అన్నారు. తాము 1990–91లో ఇదే పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదో తరగతి వరకు చదువుకున్నామని అన్నారు. తమతో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఒక వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో దువ్వాడ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ నర్సింగ్,డిజిటల్ ఎక్స్ ప్రెస్ యజమాని బాలాకుమార్,ఎస్.పిల్ కృష్ణారెడ్డి, చట్టి గోపి,నూకరాజు,కృష్ణ,రామకృష్ణ, రామారావు, షకీలా, కృష్ణకుమారి, శైలజ, రజియా బేగం, పల్ల వరలక్ష్మి, లక్ష్మి, జయ,ఉదయ భాస్కర్, సుధీర్ కుమార్, మారుతి శంకర్, మల్లేశ్వరరావు, అనిల్ కుమార్, ఆనందమౌళి, ఉపాధ్యాయులు సిహెచ్.కృష్ణ శాస్త్రి, సిహెచ్.బుజ్జి, ఎన్.సుహాసన్, టి.అప్పారావు, సిహెచ్ శ్రీదేవి, జే.దేముళ్ళు, ఎం.రామారావు, జి.అప్పలరాజు (స్టాఫ్ సెక్రెటరీ), పి.భీమారావు, ఎం.వసుంధర తదితరులు పాల్గొన్నారు.

# హత్యలు, అత్యాచారాలు, మద్యం అంశంపై సదస్సు

**పాలకొండ, మార్చి 2,మేజర్‌న్యూస్**




అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా హత్యలు, అత్యాచారాలు, మద్యం అనే అంశంపై జరిగిన సదస్సులో ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రామిక మహిళలు చిన్నారులపై అకృత్యాలురోజు రోజుకి పెరిగి పోతున్నాయని, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు వేయాలని, సమాజంలో పురుషులతో పాటు స్త్రీలకు సమాన స్థానం కల్పించాలని భారత రాజ్యాంగం పేర్కొంటుందని, చట్టం ముందు అందరూ సమానులేనని, భారత శిక్ష స్మృతి స్పష్టం చేస్తోంది.ఇవన్నీ కాగితాలకే పరిమితమై ఉన్నాయని అన్నారు.పని ప్రదేశాల్లో మహిళ కార్మికులకు అన్ని విధాల రక్షణ కల్పించే బాధ్యత ఆయా సంస్థలదేనని,ప్రభుత్వం ప్రయివేటు సంస్థలు,పరిశ్రమలు తదితరాల్లో పురుషులతో పాటు పనిచేస్తున్న శ్రామిక మహిళలకు రక్షణ కల్పించ బడుతుందో లేదో అని పర్యవేక్షించాల్సిన ప్రభుత్వాలు ఈ విషయాన్ని ఏ మాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. దాని ఫలితంగానే శ్రామిక మహిళలు,విద్యార్థుల మీద వేదింపులు, దాడులు, దౌర్జన్యాలు పెరుగుతున్నాయని అన్నారు. పితృస్వామ్య భావజాలానికి తగ్గట్లుగానే అశ్లీల వీడియోలు స్త్రీ, పురుష సమానత్వాన్ని గురించి కాకుండా అసమానుతులను బలపరిచే భావజాలాన్ని సినిమా సీరియల్ ద్వారా మెదడులోకి ఎక్కించుకుంటున్నారు. విద్యావ్యవస్థలో ఎక్కడ కూడా సమానత్వానికి సంబంధించిన అంశాలు బోధించకుండా సమాజం పట్ల వ్యక్తికి ఉండవలసిన బాధ్యతను చెప్పకుండా స్త్రీ,పురుష సంబంధాలు ఎలా ఉండాలో బోధించకుండా ఈనాడు మనం మగవారు, ఆడవారి పట్ల గౌరవంగా మాట్లాడాలని, ప్రవర్తించాలని ఆశించడం మహిళలు పురుషులతో సమానంగా చర్చల్లో పాల్గొనాలని, రాజకీయ ఆర్థిక సామాజిక రంగాల్లో ముందడుగు వేయాలని ఆశించడం దుస్సాహసం. 2013లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చిన ఆదేశాలు అమలు కావట్లేదని దాఖలైన పిటిషన్ విచారించింది. డిసెంబర్ 31 నాటికి ప్రతి జిల్లాలో ఒక అధికారి నియమించాలని, అధికారి 2025 జనవరి 31 నాటికల్లా స్థానిక ఫిర్యాదు కమిటీలు ఏర్పాటు చేయాలని, తాలూకా స్థాయిలో నోడల్ అధికారులు నిర్మించాలని ఆదేశించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధానికి సుప్రీంకోర్టు ఆదేశాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తితో ఐక్య పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం(ఐద్వా), సీఐటీయూ ఆధ్వర్యంలో ఎన్. హిమప్రభ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఐద్వా జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి బి. అమరవేణి, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు జి.సుందరమ్మ తదితరులు మాట్లాడుతూ మహిళల హక్కుల సాధనకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ర్యాలీలు, సభలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# త్రిదండి చిన్న జీయర్ స్వామిని కలిసిన కాళీ స్వామియాజి



**పార్వతీపురం రూరల్, మార్చి 2, మేజర్‌న్యూస్**

ప్రముఖ ఆధ్యాత్మిక గురువు త్రిదండి చిన్న జీయర్ స్వామిను పట్టణానికి చెందిన శ్రీ విద్యా సర్వమంగళ దేవిపీఠం వ్యవస్థాపకులు మురిపాక కాళిదాసు శర్మ యాజి కలిసి ఆశీర్వచనం తీసుకున్నారు. ఆదివారం ఉమ్మడి జిల్లాలోని చీపురుపల్లిలో జరిగిన ఓ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిన్న జీయర్ స్వామి హాజరయ్యారు. అదే వేడుకలో కూడా కాళిదాసు శర్మ పాల్గొడంతో గురువు ఆశీర్వచన తీసుకొని ఇటీవల పట్టణంలో జరగనున్న కార్యక్రమానికి ఆహ్వానం పలికారు.

# ఏకలవ్య పాఠశాలలో ప్రవేశ పరీక్ష ప్రశాంతం



**గుమ్మలక్ష్మీపురం, మార్చి 2, మేజర్‌న్యూస్**

ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశానికి అర్హత పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. ఈ మేరకు మండల సహాయ గిరిజన సంక్షేమ శాఖ అధికారి బి.సురేష్ కుమార్ మాట్లాడుతూ, మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను నిర్వహించామని ఇందులో స్థానిక ఏపీ గిరిజన గురుకుల బాలికల (పిటిజి) పాఠశాలలో ఒక కేంద్రం, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో రెండో కేంద్రాన్ని నిర్వహించామని అన్నారు. పీటిజి బాలికల పాఠశాలలో 136 మంది విద్యార్థులకు 128 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, అలాగే ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో 394 మంది విద్యార్థులకు గాను 382 మంది విద్యార్థులు హాజరై పరీక్షలను రాశారని అన్నారు. ఈ మేరకు త్వరలో పరీక్ష ఫలితాలు విడుదల అవతాయని ఆయన తెలిపారు.

# గిరిజనులకు ఎమ్మెల్సీ అవకాశాన్ని కల్పించాలి

**గుమ్మలక్ష్మీపురం, మార్చి 2, మేజర్‌న్యూస్**



కూటమి ప్రభుత్వం గిరిజనులకు ఎమ్మెల్సీ (శాసన మండలి సభ్యుని)గా అవకాశం కల్పించాలని ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రోబ్బ లోవరాజు కోరారు. రాష్ట్రంలో సుమారు 10 లక్షల జనాభా ఉన్నటువంటి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న గిరిజనులకు రిజర్వేషన్ ప్రకారం ఎంపి, ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అవకాశం ఉంటుంది. కాని మైదాన ప్రాంతంలో సుమారుగా ఇరవై లక్షలు జనాభా ఉన్నటువంటి గిరిజనుల కోసం వాళ్ళ తరపున శాసనసభలో, శాసనమండలిలో వాళ్ళ సమస్యలపై ప్రస్తావన చేయడానికి అవకాశం లేకుండా పోతుందని అన్నారు.దాని వలన వారు పడుతున్నటువంటి బాధలు, సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియకుండా ఉండే పరిస్థితి నేటికీ కూడా ఉందని అన్నారు. మైదాన ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులకు అటు కలెక్టరేట్, ఇటు ఐటిడిఎ ఎటు తెలియకపోవడం చాలా బాధాకరం అన్నారు. అందుకోసం మైదానం ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులకి ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే వాళ్లకు ఉన్నటువంటి సమస్యలు కూడా చట్టసభల్లో ప్రస్తావన చేయడానికి అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. సిఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెద్ద మనసుతో ఆలోచించి మైదాన ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తారని ఆయన కోరారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో ఎల్విన్ పేటలో పారిశుధ్య కార్యక్రమం

**గుమ్మలక్ష్మీపురం, మార్చి 2, మేజర్ న్యూస్**



గుమ్మలక్ష్మీపురం మండలంలోని ఎల్విన్ పేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న మురుగునీటి వీధి కాలు వలను ఎల్విన్ పేట సర్పంచ్ చైతన్య స్రవంతి ఆధ్వర్యంలో శనివారం పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ పరిధిలో ఉన్న వీధి కాలువలు, వాటర్ ట్యాంకులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసర పరిశుభ్రత కూడా చక్కగా ఉంచుకోవాలని అన్నారు. అదేవిధంగా కాలువల్లో మురుగు నీరు నిల్వ ఉండటం వల్ల, అందులో దోమలు గుడ్లు పెట్టి వ్యాప్తి చెంది మనకు కుట్టే అవకాశం ఉంటుందని దాని వల్ల జ్వరాలు వస్తాయని సూచించారు. ఈ కార్యక్రమానికి ఈ.ఓ.పీ.ఆర్.డి.ఎన్. ధర్మారావు, పంచాయితీ కార్యదర్శులు నాగరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సూర్యపీఠంలో ఆదిత్య పంచాయతన క్షీరాభిషేకం

## బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి



**పార్వతీపురం, మార్చి 2, మేజర్‌న్యూస్**

సప్త సూర్య నమ స్కారములు, చండీ హోమములు, సువాసినీ అర్చన లు సౌర దీక్షలో భానువార ప్ర యుక్త హెూమ ములు, సకల కార్య సిద్ధి రామా యణ మంత్ర హెూమము, మన్యుసూక్త, ఆయుస్సూక్త, దుర్గాసూక్త, ఋగ్వేద సూర్య సూక్త, పారాయణ సహిత హవనములు, ఆదిత్య పంచాయతన క్షీరాభిషేకం మరియు మిత్ర రవి సూర్య భాను ఖగ పూష హిరణ్యగర్భ మరీచి ఆదిత్య సవితృ అర్క భాస్కర దేవతలకు పూజలతో సప్త సూర్య నమస్కారములు తృచ సౌర సంపుటితో శాస్త్రోక్తంగా జరిగాయి. ఆదిత్య పంచాయతన సూర్యపీఠంలో వేంచేసియున్న అంబికా దేవి ప్రీతికరంగా లఘుచండీ మంత్ర హవనములు, సువాసినీ అర్చనలు, నవనాగ అర్చన సహిత నవగ్రహ హెూమములు బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి అధ్వర్యంలో జరిగాయి. వేమకోటి వివేకానంద్, వి.తేజ శర్మ, డి.ఉమాశర్మ, మ.ఆదిత్య శర్మ, హర్ష శర్మ, అవధాని శర్మ, తదితరులు వైదిక సహకారం అందించారు. కార్యక్రమానంతరం యజ్ఞ ప్రసాదంగా నారాయణ సేవ చేసారు.

# విజయవంతంగా ముగిసిన మెగా ఉచిత వైద్య శిబిరం

**గుమ్మలక్ష్మీపురం, మార్చి 2, మేజర్‌న్యూస్**



కురుపాం మండలం, బియ్యాలవలస పంచాయతీ, మూలిగూడ జంక్షన్ (దురబిల్లి జంక్షన్) వద్ద ఆదివారం బిగ్ టివి ఆధ్వర్యంలో ఎస్ సోసైటీ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి షేక్ గౌస్, బియ్యాల వలస సర్పంచ్ పువ్వల అజారీ సంయుక్త సహకారంతో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ వైద్య శిబిరానికి దురబిల్లి, మంత్రజోల, రంగుపురం, కుశబాడీ, సేకుపాడు, గుజ్జుపాడు గ్రామాల నుంచి సుమారు 120 మందికి పైగా రోగులు వచ్చి వైద్య పరీక్షలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పువ్వల అజారి రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు కురుపాం, రేగిడి, దుడ్డుకల్లు హాస్పటల్ వైద్యులు శంకరావు, స్వాతి, సుకృత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన బిగ్ టివి యాజమాన్యానికి ఎస్ సొసైటి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో బియ్యాల వలస మాజీ సర్పంచ్ పువ్వల పత్తి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేరుకే పైలెట్ ప్రాజెక్టు.. లక్షలు వృథా లక్ష్యం శున్యం

## పల్లెల్లో దాహం కేకలు -పెదబొండపల్లి గ్రామానికి ఈ ప్రాజెక్ట్ ద్వారా తాగు నీరు అందక అవస్థలు -గ్రామాల్లో పనిచేయని పైప్ లైన్‌లు కొళాయిలు

**పార్వతీపురం, మార్చి 2, మేజర్‌న్యూస్**



పేరుకే పైలెట్ ప్రాజెక్ట్... లక్షలు వృథా లక్ష్యం సూన్యం అన్న చందంగా మారింది.కూటమి ప్రభుత్వం విద్యా, వైద్యం, తాగు నీరుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తామనిఒక వైపు హామీలు ఇస్తున్నప్పటికి గ్రామాలలో దాహం కేకలు వినిపిస్తున్నాయి. డి.శిర్లం పైలెట్ ప్రాజెక్ట్ ద్వారా గ్రామాలకు అందించ వలసిన తాగు నీరు అందడం లేదు.మండలంలో 65 గ్రామాలతోపాటు 25 మధుర గ్రామాలకు తాగునీరు అందించే బందలుప్పి- డోకిశిల పైలెట్ ప్రాజెక్టు పడకేసింది. అందులో తలెత్తిన సాంకేతిక సమస్యల వల్ల ఎప్పటికప్పుడు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో తాగునీటికి పల్లెలు అల్లాడు తున్నాయి. మక్కువ మండలం డి.శిర్లాంలోని సువర్ణముఖి నదిలో ఇన్ఫల్టేషన్ బావుల్లో మోటార్లు పాడవుతూనే ఉన్నాయి. దీంతో పార్వతీపురం మండలంలోని పలు గ్రామాల ప్రజలతో పాటు డోకిశిల గిరిజన సంక్షేమ వసతిగృహం, కవిటిభద్ర కెజిబివి విద్యార్థులకు తాగునీరు సక్రమంగా అందకపోవడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కవిటి



భద్ర పైప్‌లైన్ ఎప్పటికప్పుడు మరమ్మతులకు చేరుకుంటుంది. సువర్ణముఖి నది నుంచి 40 కిలోమీటర్ల దూరం వరకు పైపులైను అమర్చి పార్వతీపురం మండలంలోని 65 గ్రామాలకు నీరు సరఫరా చేస్తున్నారు. కొద్ది రోజులుగా సువర్ణ ముఖి నది వద్ద మోటార్లు పాడవడంతో అన్ని గ్రామాలకు తాగునీరు రావడం లేదు. ఇక్కడ నిత్యం ఇదే సమస్య వేధిస్తున్నా అధికారులు పూర్తిస్థాయిలో దృష్టి సారించడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఈ సమస్యను, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు దృష్టిసారించాలి. పైలెట్ ప్రాజెక్టు ఇన్ఫల్టేషన్ బావిఇసుక మేటలతో తరచూ సమస్యలుడి. శిర్లాం వద్ద నదిలో నీటిని శుద్ధి చేసి ట్యాంకులకు సరఫరా చేసేందుకు ఇనఫిల్టేషన్ బావులు తవ్వించారు. ఇక్కడ 12 మీటర్ల లోతు నుంచి మోటార్ల సాయంతో నీరు పంపింగ్ చేస్తారు. ఈ సమయంలో అడుగు భాగంలో ఇసుక మేటలు వేయడంతో ఫుట్ వాల్వులు, మోటార్లు ఇటీవల పాడయ్యాయి. ప్రస్తుతం వీటికి మరమ్మతులు చేపడుతూనే ఉన్నారు. అలాగే పెదబొండపల్లి గ్రామానికి ఈ ప్రాజెక్ట్ ద్వారా తాగు నీరు అందించాలి. కానీ ఎప్పుడు పూర్తి స్థాయిలో తాగు నీరు అందడం లేదు. పెదబొండపల్లి ఈ గ్రామం లోజనాభా పాపులేషన్ ఎక్కువ దాన్ని అనుసరించి నీళ్లు ట్యాంక్ కెపాసిటీ ఇవ్వాలి. ఈ గ్రామానికి సుమారు లక్షా ఏబై వేల లెటర్స్ నీళ్ల ట్యాంక్ కేపాసిటీ ఉండాలి కానీ 40 వేల లేటర్ కెపాసిటీ కలిగిన ట్యాంక్ ఉండడంతో గ్రామానికి తాగు నీరు అందక బోరు బావులు, చెరువులో కలుషిత నీటినే తీసుకు వచ్చి తాగుతున్నారు. అలాగే ఇప్పుడు ఉన్న ట్యాంక్ నీరు చాలక పోవడం తో గ్రామ సమీపంలో తామర చెరువు వద్ద బావిలో కలుషిత నీటిని అందిస్తున్నారు. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అసలే నీరు రాదు వచ్చిన సమయంలో కూడా గ్రామంలో సామురౌతు వీధిలో మొక్కుబడిగా చిన్న పైప్ లైన్ వేయడంతో అసలు పూర్తిగా కొళాయిల ద్వారా రావడం లేదని ఆ వీధిలో మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి వచ్చే తాగు నీరు ఎప్పుడో మరచిపోయారు. ప్రతి ఏటా ఇదే సమస్యతో నీటి సరఫరా అంతరాయం కలుగుతుండటంతో గ్రామాలలో ప్రజలు తాగు నీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి అధికారులు, పాలకులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# మాజీ ఏఎంసీ డైరెక్టర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

**పార్వతీపురం, మార్చి 2, మేజర్‌న్యూస్**



పార్వతీపురం పురపాలక సంఘం 25వ వార్డుకు చెందిన వైసిపి సీనియర్ నాయకులు మాజీ ఏఎంసీ డైరెక్టర్ శ్రీమతి గండి లక్ష్మి గత కొన్ని వారాలుగా అనారోగ్యంతో బాధపడుతున్నారన్న విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు ఆదివారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సభ్యులు నిమ్మకాయల సుధీర్, వి.నేతాజీ, ఏస్సీ సెల్ అధ్యక్షులు కోలా సుధ, వైసిపి నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లాలో చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యాన్ని, అపహాస్యం చేయడమే

## మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు



**పార్వతీపురం, మార్చి 2, మేజర్‌న్యూస్**

రాజ్యాంగ బద్దంగా ఎన్నుకోబడిన ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలందరినీ సమానంగా చూడాల్సింది పోయి ప్రజాస్వామ్య హక్కులను కాలరాసేలా మాటలాడటం సహేతుకం అని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆరోపించారు. ఆదివారం వైసిపి పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచిన 1.40 కోట్ల మంది రాష్ట్ర ప్రజలకు ఏమీ చేయకూడదు అని చంద్రబాబు బహిరంగంగా చెప్పడం చూస్తే ఆయనకు ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై ఏ మాత్రం గౌరవం లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు రాజ్యాంగ అత్యున్నత పదవిలో ఉన్న చంద్రబాబు చేసిన సంకుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్య వాదానికి గొడ్డలి పెట్టు వంటివి – మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు వ్యాఖ్యణించారు.

# ‘చదవడం మాకిష్టం’ కార్యక్రమం

## గ్రంథాలయ నిర్వాహకులు నల్ల మధుసూధనరావు -విద్యార్థులకు పలురకాల ఆటలు పోటీలు

**గరుగుబిల్లి, మార్చి 2, మేజర్‌న్యూస్**




మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాల యసంస్థ కార్యదర్శి బోనెల లక్ష్మి ఆదేశాలు మేరకు ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమంను నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగం గా సరోజిని నాయుడు జీవిత చరిత్రను విద్యార్థులకు చదివి వినిపించారు. పద్యంలు, గద్యంలు, చదరం గం, క్యారం బోర్డు, పోటీలను విద్యార్థులకు నిర్వహిం చారు. శాఖా గ్రంథాల యం నిర్వాహకులు నల్ల మధు సూదనరావు మాట్లా డుతూ గ్రంథాలయాల్లో విద్యార్థు లకు ఎంతో ఉపయోగపడే పలురకాల పుస్తకాలను సిద్ధం చేశామని వీటిని చదువు కోవాలని కోరారు. పోటీ పరీక్షలకు ఉపయోగ పడే పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గ్రంథాలయంలో జిల్లా గ్రంథాల య సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు నిర్వహిస్తున్న చదవడం మాకిష్టం కార్యక్రమంను విజయ వంతంగా నిర్వహించడంతో పాటు విద్యార్థులకు చదువుపై ఆసక్తి కలిగించేలా పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం నిర్వహించిన చదవడం మాకిష్టం కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారని గ్రంథాలయ నిర్వాహకులు మధుసూదనరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీగట్టాలమ్మ తల్లి ఆలయ పున్ణఃప్రతిష్ట మహోత్సవం

### ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు -మేళ తాళాలతో ఊరేగింపుగా ఆలయం వరకు తరలి వెళ్లిన భక్తులు -గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు



గరుగుబిల్లి, మార్చి2, మేజర్‌న్యూస్

మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో శ్రీగట్టాలమ్మ తల్లి గ్రామదేవత ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవము ఆదివారం ఘనంగా జరిగింది. శ్రీగట్టాలమ్మ తల్లి గ్రామ దేవత ఆలయ పున:ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా ఉదయం 5 గంటలకు మేళ తాళాలతో మహిళలు బిందెలతో నీళ్లు పట్టుకుని ఊరేగింపు గా ఘట్టాలమ్మ తల్లి గ్రామ దేవత ఆలయము వరకు తరలి వెళ్లారు. శ్రీగట్టాలమ్మ తల్లి గ్రామదేవత ఆలయ పున: ప్రతిష్ట మహోత్సవమును ఉదయం 11గంటల 19నిమిషాలకు విగ్రహ, పూర్ణకలశ ప్రతిష్ట మహోత్సవమును ఘనంగా నిర్వహించామని గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు(మహేష్) తెలిపారు.అదే విధంగా మధ్యాహ్నం శ్రీగట్టాలమ్మ తల్లి అమ్మవారి సన్నిధిలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదమును స్వీకరించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు చింతాడ తవిటాచారి, నగిరెడ్డి సింహాచలం, చింతాడ రుద్ర కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఫర్నిచర్‌ను అందజేసిన పూర్వ విద్యార్థి

సీతానగరం, మార్చి 2, మేజర్‌న్యూస్



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన 1999 విద్యాసంవత్సరానికి చెందిన పదవతరగతి పూర్వవిద్యార్థులు సూర. రవికుమార్ తరగతి గదుల్లో పాఠ్యాంశ బోధనకు వీలుగా రూ.25 వేలు ఖరీదుచేసే టేబుళ్ళను వితరణ గావించారు. ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయిని సంప్రదించిన ఆయన పాఠశాల అవసరతను తెలుసుకుని ఫర్నిచర్ సదుపాయం కల్పించడం పట్ల ఆయనకు ప్రధానోపాధ్యాయిని ఇల్లా ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ పలగర శ్రీదేవితో పాటు ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.



## పంచాయితీలపై ప్రత్యేక దృష్టి

### సర్పంచ్ బి.గంగ అప్పలనాయుడు

మునగపాక, మార్చి 3, మేజర్‌న్యూస్

మండలంలో మూలపేట పంచాయతీ గ్రామంలో పాడైపోయిన వీధి దీపాల స్థానంలో ఆదివారం కొత్త వీధిలైట్లు వేయడం జరిగిందని సర్పంచ్ భీశెట్టి గంగ అప్పలనాయుడు తెలిపారు, గ్రామం మొత్తం మీద లైట్లు పోయిన స్థానంలోనే కొత్త వీధిలైట్ల వేసామని, మా పాలకవర్గం పారిశుధ్యం, త్రాగునీటిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొల్లేటి దేవి చంద్ర, వార్డు మెంబర్లు ఆడారి సత్యనారాయణ, కాండ్రేగుల వరలక్ష్మి, కాండ్రేగుల శ్రీనివాసరావు, ఎల్లపు పరదేశి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

విజయనగరం టౌన్, మార్చి 2, మేజర్‌న్యూస్



నగరంలో ఉడా కాలనీ ఫేజ్-3 పార్క్‌లో ఆదివారం ఈవినింగ్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ నృషేన్ ఆదిత్య పాల్గొని గుండె సంబంధిత వ్యాధులు బిపి,షుగర్ వ్యాధి పరీక్షలను ఉచితంగా చేశారు. ఈ కార్యక్రమంలో ఈవినింగ్ వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ జామి అప్పలసూరి, సెక్రెటరీ టీ.చిన్నారావు, కోశాధికారి కె.ఆదినారాయణ, స్థానిక ప్రజలు, ఈవినింగ్ వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తులను ఆశీర్వదించిన చినజీయర్ స్వామి



చీపురుపల్లి, మార్చి 2, మేజర్‌న్యూస్

శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి చీపురుపల్లి విచ్చేశారు. పట్టణంలోని ఆంజనేయపురంలోని ఒక ప్రైవేటు కార్యక్రమానికి వచ్చిన ఆయన్ని ఆదివారం సందర్శించిన భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. చీపురుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్తలు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చిన్న జీయర్ స్వామి హాజరయ్యారు. కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామిని చీపురుపల్లి, గరివిడి, రాజాం ప్రాంతాలకు చెందిన పలువురు వ్యాపారవేత్తలు, ప్రముఖులు ఈ సందర్భంగా చిన్న జీయర్ స్వామిని దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. కాగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, టీడీపీ నాయకులు కుటుంబసభ్యులతో కలసి చినజియర్ స్వామిని దర్శించుకున్నారు.

## ఎన్‌సిసి విద్యార్థులకు పకడ్బందీగా పరీక్షలు

చీపురుపల్లి, మార్చి 2, మేజర్‌న్యూస్



ఎన్‌సీసీలో ఏ సర్టిఫికెట్ పొందేందుకు విద్యార్థులకు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం పరీక్షలు నిర్వహించారు. పాఠశాల ఎన్‌సీసీ అధికారి మామిడి శ్రీనివాసరావు, 3ఎ నావెల్ యూనిట్ నుండి పెట్టీ ఆఫీసర్ అనిల్ కుమార్‌ల పర్యవేక్షణలో పరీక్షలు పగడ్బందీగా నిర్వహించారు. ఉదయం ఎనిమిది గంటలకు ఎన్‌సిసిలో డ్రిల్ కి సంబంధించి పరీక్షలు నిర్వహించగా 10గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రాత పరీక్ష నిర్వహించారు. జూనియర్ డివిజన్ 25 బాధ్యత సంబంధించి నిర్వహించిన ఈ పరీక్షలలో 53 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని పరీక్షలు రాసినట్టు శ్రీనివాసరావు చెప్పారు.

## భక్తిశ్రద్ధలతో తోటలో దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట

### విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి. రాంప్రసాద్ - దుర్గమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కొరకు రూ.1 లక్ష అందించిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి





కొత్తవలస, మార్చి 2, మేజర్‌న్యూస్

మండలంలోని రామలింగాపురం గ్రామ సమీపంలోని దేవాడ. ముసిరం గ్రామాల మధ్యలో మామిడి తోటలో వెలసిన తోటలో దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట ఆదివారం ఉదయం ఏడు గంటల 26 నిమిషాలకు ఉత్తరాభద్ర నక్షత్ర మీన లగ్నమందు ఓం సదనం ఆధ్యాత్మిక జ్ఞానపీఠ వ్యవస్థాపకులు ఆగమ పండితులు. బ్రహ్మశ్రీ అంపోలు ఉమా మహేశ్వర శర్మచే విగ్రహ ప్రతిష్ట మహో త్సవం రంగ రంగ వైభవంగా నిర్వహించారు. దుర్గమ్మ ఆలయ వ్యవస్థాపకులు ఏరువాక వెంకటరమణ ఆధ్వర్యంలో ఉదయం నుండి అమ్మవారికి ధూప దీప నైవేద్యాలతో పూజలు. హెూమాలు నిర్వహించారు కొత్త వలస పంచాయతీ పరిధిలోగల కుమ్మర బంజిరి గ్రామానికి చెందిన కోన అచ్చిబాబు వెంకటేశ్వరి (బుజ్జమ్మ )దంపతుల. కిరణ్ కుమార్. భాగ్య సుకన్య దిలీప్‌కుమార్‌ల ఆర్థిక సహాయంతో దుర్గమ్మ అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేశామని ఏడువాక రమణ తెలిపారు. దుర్గమ్మ తల్లి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎస్.కోట శాసనసభ్యురాలు శ్రీమతి కోళ్ల లలిత కుమా, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్.అనంతరం దుర్గమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కొరకు రూ.1లక్షను ఆలయ కమిటీ సభ్యులకు అందించడం జరిగింది. ఆలయ అభివృద్ధికు గతంలో రూ.50వేలు ఇవ్వడం జరిగిందని ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని మరో రూ.50వేలు ఇచ్చి అమ్మవారి గుడికి అందజేశారు. సహాయసహకారాలు అందించిన కోళ్ల దంపతుల నిర్ణయం పట్ల రామలింగంపురం గ్రామస్థులు హర్షం వ్యక్తపరిచారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్న సమారాధనలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## కేంద్ర మంత్రులను కలసిన జిల్లా బీజేపీ అధ్యక్షులు

కొత్తూరు, మార్చి 2, మేజర్‌న్యూస్





కేంద్ర మంత్రులు కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి, మరో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు హైదరాబాద్‌లో ఒక ప్రైవేట్ ఫంక్షన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. సిరిపురం జిల్లా అధ్యక్షులు ఎంపికైన తర్వాత కేంద్ర మంత్రులను కలవడం ఇదే మొదటి సారి. స్థానిక పరిస్థితుల పై కొద్దిసేపు ముచ్చటించారు. గతంలో ఇద్దరు కేంద్ర మంత్రులతో సిరిపురం తేజేశ్వర రావు కొద్దిపాటి తత్సంబంధాలు ఉండేవి.

## సమాజ శ్రేయస్సే వాకర్స్ సంస్థలు లక్ష్యం

### నగర పాలక సంస్థ కమీషనర్ ప్రసాద్




శ్రీకాకుళం, మార్చి 2, మేజర్‌న్యూస్

వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు సమాజ నిర్మాణానికి శ్రేయస్సుకు పాటుపడే స్వచ్ఛంద సంస్థలో వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ నిలవడం ఎంతో గర్వంగా ఉందని శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాద్ అన్నారు. శ్రీకాకుళం నగరంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్, స్టార్ వనితా వాకర్స్ క్లబ్‌ల నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార ఉత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ కమీషనర్ మాట్లాడుతూ కాలంతో పాటు మనిషి జీవన శైలి కూడా మారుతుందని ఉరుకుల పరుగుల జీవితంలో అనేక సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు నడక ఒక్కటే ఏకైక సాధనం అన్నారు. ఒకనాడు అరవై యేండ్ల వయసు దాటిన వారు మాత్రమే వాకింగ్ జాగింగ్ ఇతర వ్యాయామాలు చేసే వారని నేడు అందుకు విరుద్ధంగా అన్ని వయస్సుల వారు నిత్య జీవితంలో వాకింగ్ ఒక భాగంగా చేసుకొని నడుస్తున్నారు అని అన్నారు. నిత్య జీవితంలో ఎదురయ్యే అనేక రోగాల నుండి ఉపశమనం పొందాలంటే నడకే మార్గమని అన్నారు. 'నడువు.. నడిపించు' అనే నినాదంతో అందరకీ సేవ చేసే భాగ్యం వాకర్స్ క్లబ్స్ కల్పిస్తున్నాయి అని ఇది ముమ్మాటికీ ఎంతో శుభపరిణామం అని కమీషనర్ కొనియాడారు. శ్రీకాకుళం నగర పాలక సంస్థ చేపడుతున్న సామాజిక సేవల్లో స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు ఇప్పటికే భాగస్వామ్యం అవుతున్నారని. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో స్వచ్ఛ శ్రీకాకుళం సాధనలో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. 'మానవ సేవే మాధవ సేవ' అనే పెద్దల వాక్కుకు అనుగుణంగా వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ దూసుకుపోతుంది అని నూతన గవర్నర్ కొంఖ్యాన మురళీధర్ అన్నారు. జాతీయ స్థాయిలో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలకు ధీటుగా వాకర్స్ సంస్థలు ఇతోధికంగా సేవలు అందిస్తున్నాయి అని అన్నారు. నాలుగు దశాబ్దాల ప్రయాణంలో ఎన్నో ఎన్ని ఎన్నో మైలురాళ్ళు దాటుకొని వాకర్స్ సంస్థలు సమాజ నిర్మాణానికి ప్రతి నిత్యం సేవలు అందిస్తూ ముందుకు సాగుతున్నాయని అన్నారు. వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ మాజీ గవర్నర్ పీజీ గుప్తా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు కర్రోతు సత్యం, ప్రకాశరావు.. గుడ్ల సత్య నారాయణ, ఎలక్ట్ గవర్నర్ ఏ.తిరుపతిరావు, ఆర్ట్స్ కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్, ఎన్‌సిసి అధికారి డా.యాల్ల పోలినాయుడు. స్టార్ వాకర్స్ క్లబ్ ఫౌండర్ గేదెల ఇందిరాప్రసాద్, స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు ఎస్. జోగి నాయుడు, రత్నాల వరప్రసాద్, డా.జి. నారాయణరావు, బీవీ రవిశంకర్, సుగంధం సంజీవరావు, చలపాక సూర్యారావు, గురు ఆనందరావు, గజెల్స్ వాసుదేవాచారి, జి.వాసుదేవరావు, ఎన్.ఉపేంద్ర, గోలీ సంతోష్, ఎండ మోహన్, నందిగాన వెంకట కామేశ్వర రావు, మెట్ట ధనుంజయ భట్ల, స్టార్ వనితా వాకర్స్ క్లబ్ ప్రతినిధులు వాసంతి, శాంతి, రామ్ బాయ్, గౌరీ, తదితరులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం నూతన గవర్నర్ కె.మురళీధర్ సారధ్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. స్టార్ వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఇదే తెలుగు రాష్ట్రాల్లో అత్యుత్తమ సేవాక్లబ్‌గా పేరుగాంచిన శ్రీకాకుళం స్టార్ వాకర్స్ క్లబ్‌కు నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుడ్ల జగ్గారావు, కార్యదర్శిగా గోలీ ఉమామహేశ్వరరావు, కోశాధికారిగా బొడ్డేపల్లి ప్రసాద్‌రావు, ఉపాధ్యక్షులుగా బి.దేవీ ప్రసాద్, జోలీ వాకర్‌గా ఎం.మల్లిబాబు, క్లబ్ సలహా మండలి సభ్యులుగా మరో తొమ్మిది మంది సభ్యులు ఎన్నికైనారు. వీరు అంతా వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ నిబంధనలు మేరకు ప్రమాణ స్వీకారం చేశారు. స్టార్ వనితా వాకర్స్ క్లబ్ నూతన కార్యవర్గం మహిళలను సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తయారుచేసేందుకు స్టార్ వాకర్స్ క్లబ్లో అనుబంధ సంస్థగా స్టార్ వనితా వాకర్స్ క్లబ్ అవతరించింది ఈ క్లబ్‌కు రెండవసారి అధ్యక్షురాలుగా గేదెల లక్ష్మీ, కార్యదర్శిగా వి.వాసంతి, కోశాధికారిగా అడపా శాంతి ఎన్నికైనారు. ఇతర కార్యవర్గ సభ్యులుగా మరో తొమ్మిది మందిని ఎన్నుకున్నారు శ్రీనిధి మెడికల్ ప్లాజా వారి సారధ్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వాకింగ్‌కు వొచ్చే వారు అంతా ఉచిత వైద్య శిబిరం వద్దకు వచ్చి ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు. శ్రీకాకుళం నగరంలో ఉన్న అన్ని వాకర్స్ క్లబ్స్ ప్రతినిధులు విజయనగరం, పార్వతీపురం జిల్లాల నుండి వొచ్చిన ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం




పాయకరావుపేట, మార్చి 2, మేజర్‌న్యూస్

బిగ్ టీవీ ఆధ్వర్యంలో హైమా నేత్రాలయం సహకారంతో పట్టణంలోని ఆనంద్ నగర్ కాలనీలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 120 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తోట నగేష్, టిడిపి నాయకులు గూటూరు శ్రీనివాసరావు, కంటి వైద్యులు పి.ఎస్.ఆర్. ప్రసాద్, వార్డు సభ్యులు మలిపెద్ది వెంకటరమణ, దొంగబాబు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పార్లమెంటు ఎదుట బ్యాంకు ఉద్యోగుల ధర్నా

విజయనగరం టౌన్, మార్చి2, మేజర్‌న్యూస్



దేశ వ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల మూడో తేదీన పార్లమెంటు ముందు ధర్నా చేయాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యుఎఫ్ బియు) పిలుపు ఇచ్చిందని ఆంధ్రప్రదేశ్ యూనియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ విజయనగరం రీజనల్ కార్యదర్శి ఆర్ రాజశేఖర్ తెలిపారు. యుఎఫ్ బియు పిలుపు మేరకు ధర్నాలో పాల్గొనేందుకు విజయనగరం రీజియన్ నుంచి ప్రతినిధి బృందం ఢిల్లీ బయలుదేరి వెళ్లిందని చెప్పారు. అనేక బ్యాంకుల్లో సంవత్సరాల తరబడి ఉద్యోగ నియామకాలు జరగడం లేదని, ప్రధానమైన డిమాండ్లను కూడా పరిష్కరించడం లేదని అన్నారు. ఈ నేపథ్యంలో బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ యుఫ్ బియు ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 24,25 తేదీల్లో దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె జరుగుతుందని చెప్పారు. విజయనగరం రీజనల్ పరిధిలో రెండు రోజుల సమ్మెను విజయవంతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని రాజశేఖర్ తెలిపారు. యుఎఫ్ బియు ఇచ్చిన ప్రధాన డిమాండ్లల్లో వారానికి అయిదు రోజుల పని దినాలను అమలు చేయాలని చెప్పారు. అలాగే అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలను నిలుపుదల చేసి, శాశ్వత ఉద్యోగ నియామకాలు చేపట్టాలని తెలిపారు.

## వైద్యరంగంలో ఎనస్థీషియాకు ప్రాముఖ్యత

### ఐఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు డా. సూరిశెట్టి -మిమ్స్‌లో న్యూరో ఎనస్థీషియా సిఎంఇ జాతీయ సదస్సు




నెల్లిమర్ల, మార్చి 2, మేజర్‌న్యూస్

వైద్యరంగంలో ఎనస్థీషియా విభాగానికి అత్యంత ప్రాముఖ్యత ఉందని ఐఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సూరిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల పట్టణంలోని మిమ్స్ వైద్య కళాశాలలో న్యూరో ఎనస్థీషియా సిఎంఇ సదస్సును ఆదివారం నిర్వహించారు. నేషనల్ ఐఎస్ఏ, విజయనగరం సిటీ బ్రాంచ్ సహకారంతో నిర్వహించిన సదస్సులో వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 300 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. అనుభవజ్ఞులైన కన్సల్టెంట్లు పాల్గొని ఎనస్థీషియాకు సంబంధించిన వివిధ అంశాలపై మాట్లాడారు. సదస్సులో మిమ్స్ డీన్ డాక్టర్ లక్ష్మీకుమార్, ఎనస్థీషియా విభాగ ఆచార్యులు డాక్టర్ కె వేంకటేశ్వరరావు మాట్లాడుతూ మిమ్స్ మెడికల్ కళాశాలలో ఎంతో ప్రతిష్టాత్మకంగా సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. సిఎంఇ సదస్సు ముఖ్యంగా పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు, మత్తువైద్యులకు ఎంతగానో ఉపకరిస్తుందని చెప్పారు. ఐఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సూరిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైద్యరంగంలో ప్రధానంగా ఎనస్థీషియాకు సంబంధించి నూతన ఆవిష్కరణలను డాక్టర్ రాకేష్, డాక్టర్ మీనాక్షి సుందరం, డాక్టర్ విష్ణు మహేష్ వంటి ప్రముఖులు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ సదస్సులో ఐఎస్ఏ పూర్వ జాతీయ అధ్యక్షులు డా.ఎస్ఎస్ సి చక్రరావు, డాక్టర్ బీమేశ్వర్, డాక్టర్ ఏఎస్ కామేశ్వర, డాక్టర్ కిరణ్ కుమార్. ఐఎస్ఏ సిటీ బ్రాంచ్ వైద్యులు డాక్టర్ రామారావు, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ కృష్ణ చైతన్య, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒత్తిడిని జయించి చదివితే మెరుగైన ఫలితాలు

### స్టేట్ ఎస్సీ కమిషన్ చైర్మెన్ శంకరరావు

నెల్లిమర్ల, మార్చి 2, మేజర్‌న్యూస్



పదోతరగతి విద్యార్థులు ఒత్తడికి గురికాకుండా ఏకాగ్రతతో చదివితే మెరుగైన ఫలితాలు సాధించొచ్చని స్టేట్ ఎస్సీ కమిషన్ చైర్మెన్ డాక్టర్ డివిజి శంకరరావు సూచించారు. నెల్లిమర్ల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను ఆదివారం ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఒత్తిడి వల్ల శారీరక మానసిక ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. ఒత్తిడిని జయించి శ్రద్ధతో చదివితే జీవిత లక్ష్యాన్ని చేరుకోవచ్చని తెలిపారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచితే రోగాలకు దూరంగా ఉండొచ్చన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్రి సూర్యనారాయణ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్టుషాపుపై దాడి 101 బాటిల్స్ స్వాధీనం



నెల్లిమర్ల, మార్చి 2, మేజర్‌న్యూస్

మండలంలోని పారసాంలోని బెల్టుషాపుపై ఆదివారం నెల్లిమర్ల పోలీసులు దాడులు నిర్వహించారు. బెల్టుషాపు నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, ఆయన వద్ద ఉన్న 101 మద్యం బాటిల్స్‌ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడుని రిమాండ్ కు తరలించారు. మండలంలో బెల్టుషాపులు నిర్వహించి అక్రమంగా మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ బి.గణేష్ హెచ్చరించారు. మండలంలో ఎక్కడైనా బెల్టుషాపులు నిర్వహిస్తే 9121109444 నెంబర్‌కి సమాచారం ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## సాధికారిత వారోత్సవాల్లో మహిళలకు ప్రత్యేకంగా యోగ శిక్షణ

### జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విజయనగరం క్రైం, మార్చి 2, మేజర్‌న్యూస్



మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగం గా జిల్లా కేంద్రంలో పోలీసు పరేడ్ గ్రౌండ్లో మహిళా పోలీసు సిబ్బందికి ప్రత్యేకంగా యోగ తరగతులను నిర్వహించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 2న తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - యోగ అనేది శరీరానికి, మనస్సుకి, ఆత్మకు శాంతి కలిగించే ప్రాచీనమైన సాధన అని అన్నారు. మహిళలు కుటుంబ బాధ్యతలను, ఉద్యోగ బాధ్యతలను నిర్వహిస్తూ, హార్మోనల్ సవాళ్లను ఎదుర్కొంటారని, వాటిని అధిగమించడానికి యోగ సాధన ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. యోగాతో హార్మోనుల సమతుల్యత సాధించి థైరాయిడ్, ఇతర అనారోగ్య సమస్యలను అధిగమించ వచ్చునన్నారు. యోగాతో మహిళల్లో సహనశక్తి పెరుగుతుందని, ఆందోళన, ఒత్తిడి, నిద్ర సమస్యలు తగ్గి, మానసిక ప్రశాంతత పొందవచ్చునన్నారు. నిరంతరం యోగ సాధన చేయడం వలన మహిళల్లో ఆలోచన శక్తి, ఏకాగ్రత పెరిగి, పనుల్లో మంచి నిర్ణయాలు తీసుకొంటూ, జీవితంలో సమర్ధవంతమైన వ్యక్తులుగా రాణిస్తారన్నారు. ప్రతీరోజూ యోగ సాధన చేయడంతో శారీక, మానసిక ఆనందాన్ని పొందవచ్చునని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. మహిళా పిఎస్ ఇన్స్పెక్టరు ఈ.నరసింహమూర్తి ఆధ్వర్యంలో యోగ శిక్షకులు మహిళా పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రత్యేకంగా యోగ శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మహిళా పీఎస్ సిఐ ఈ.నరసింహమూర్తి, ఆర్ఐ ఎన్.గోపాల నాయుడు, ఎస్సైలు పద్మావతి, నరసింగరావు, ఎఆర్ఎస్ఐ కే.రమేష్, మహిళా సిబ్బంది పాల్గొన్నారు.



## పాత రేగ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

రామభద్రపురం, మార్చి 2, మేజర్‌న్యూస్

మండల పరిధిలో పాత రేగ ఫీల్డ్ అసిస్టెంట్ లోకార్పు నాయుడు ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఈయన గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు ఇతని భార్య దేవి 2024 జులై నెలలో మృతి చెందింది ఇద్దరు పిల్లలు కలరు పాప మేఘన 8 సంవత్సరాలు బాబు చందు ఐదు సంవత్సరాలు.

## ప్రతీ షాపు యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

రామభద్రపురం, మార్చి 2, మేజర్‌న్యూస్



దొంగతన నిరోధించడానికి ప్రతీ షాపు యజమానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ వెలమల ప్రసాద్ సూచించారు. మండల పరిధిలోని ఆరిక తోట గ్రామంలో ఆదివారం సాయంత్రం షాపు యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఎక్కువగా దొం గతనాలు జరుగుతున్న దృష్ట్యా షాపు యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సీసీ కెమెరాలు ఉండడం వలన దొంగతనం జరిగినప్పటికీ గుర్తించడానికి అవకాశం ఉంటుందన్నారు. సీసీ కెమెరాలు డేటా అప్డేట్గా ఉండాలన్నారు. ముఖ్యంగా నిర్మానుష్యమైన ప్రదేశంలో ఉన్న షాపు జయమానులకు ఈ సీసీ కెమెరాలు ఎంతో అవసరమని తెలిపారు. అలాగే షాపు యజమానులంతా అవసరమైతే వాచ్మెన్ను నియమించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కానిస్టేబుళ్లు రవికుమార్, సురేంద్ర పాల్గొన్నారు.



## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే శంకర్

శ్రీకాకుళం, మార్చి 2, మేజర్‌న్యూస్

పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో ముస్లింసోదర సోదరీమణులకు రంజాన్ శుభాకాం క్షలు అల్లా దయతో క్రమశిక్షణ, శాంతి, సహనం, దాన గుణంతో ఉప వాస దీక్షలు దిగ్విజయంగా సాగాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు.

## మహిళలకు ఉచిత గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు, అవగాహన

పాయకరావుపేట. మార్చి 2, మేజర్‌న్యూస్



పాయకరావుపేట, తుని వికాస తరంగిణి ఆధ్వర్యంలో పట్టణంలోని జిల్లా పరిషత్ అతిథి గృహం వద్ద మహిళలకు ఉచిత గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు, అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస తరంగిణి సభ్యురాలు ఆండాళ్ రిందా దేవి మాట్లాడుతూ వివాహమైన ప్రతి మహిళ ఏడాదికోసారి గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. గృహిణి బాగుంటేనే గృహం బాగుంటుందని, తద్వారా సమాజం బాగుంటుందని తెలిపారు. ఇప్పటివరకు 1440 ఉచిత వైద్య శిబిరాలు జరిగినట్లు తెలిపారు. మహిళా వైద్యులచే ప్రపంచ ఆరోగ్య సంస్థ ధృవీకరించిన విఐఏ పరీక్షలు, కాల్పోస్కోపి పరీక్షలు చేయించి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. సమస్య ఎక్కువగా ఉన్నవారికి తదుపరి పరీక్షలకు పంపనున్నట్లు తెలిపారు. రొమ్ముకు సంబంధించిన పరీక్షలు స్వయంగా చేసుకునే విధానాన్ని మహిళలకు అవగాహన కలిగిస్తున్నట్లు ఆండాళ్ రిందాదేవి తెలిపారు. వికాస తరంగిణి కాకినాడ టీం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైద్యాధికారులు అనంతలక్ష్మి, పుష్ప, వికాస తరంగిణి సభ్యులు వెంకటలక్ష్మి, శైలజ, సూర్య, రాణి, దేవి, రాధ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగట్టాలమ్మ తల్లిని దర్శించుకున్న జనసేన పార్టీ నాయకులు

### జనసేన పార్టీ నాయకులను ఆహ్వా నించిన జనసేన పార్టీ కన్వీనర్ బోను శివ -శ్రీగట్టాలమ్మ తల్లికి పూజలు నిర్వ హించిన రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు బాబు పాలూరి, కద్రక మల్లేష్‌లు

గరుగుబిల్లి, మార్చి 2,మేజర్‌న్యూస్



మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలోని శ్రీగట్టాలమ్మ తల్లిని ఆదివారం రాష్ట్ర జనసేన పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి బాబు పాలూరితో పాటు, కురుపాం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి కద్రక మల్లేష్‌లు దర్శించు కున్నారు. గ్రామంలోని శ్రీగట్టాలమ్మతల్లి గ్రామ దేవత ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ రాష్ట్ర జనసేన పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి బాబు పాలూరితో పాటు, కురుపాము నియోజక వర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ కద్రక మల్లేష్‌లను ఆహ్వానించారు. శ్రీగట్టాలమ్మ తల్లి గ్రామ దేవత ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు బాబు పాలూరి, కద్రక మల్లేష్‌లు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు అక్కేన శంకర్రావు, మండల జనసేన పార్టీ నాయకులు మద్రాపు రవి, కేతిరెడ్డి అశోక్, పత్తిగూల ధర్మారావు, వెంకట నాయుడు, చంద్రశేఖర్, తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా మోద కొండమ్మ అమ్మవారి పాదాల తీర్థ మహోత్సవం

వి.మాడుగుల, మార్చి 2,మేజర్‌న్యూస్



ఘాట్ రోడ్ జంక్షన్‌లో శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి తీర్థం ఘనంగా నిర్వహించారు. భక్తులు పూజలు భజనలు కోలాటాలతో భక్తులు ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు జిల్లా స్థాయి గుర్రం పోటీలు కమిటీ వారు నిర్వహించారు. ఈ పోటీలు గౌరవ శాసనసభ్యులు జండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమానికి మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు అద్ది పల్లి జగ్గారావు ఉండూరు దేవుడు జన సేన పార్టీ మండల అధ్యక్షులు శివాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దాసరి అచ్చు తరావు జనసేన టిడిపి కూటమి నాయకులు పాల్గొన్నారు. అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు పెద్దలు ప్రజలు అందరూ సహాయ సహకారాలతో అమ్మవారి తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.

## 420లకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యే గణేష్

### దళిత సేవా పరిరక్షణ జిల్లా అధ్యక్షుడు

నర్సీపట్నం, మార్చి 2, మేజర్‌న్యూస్



ఒక పేద దళితుడిని మోసం చేసి మూడు లక్షల రూపాయలు తీసుకున్న నర్సీపట్నం పురపాలక సంఘం పరిధిలో గల బలిఘట్టం గ్రామానికి చెందిన అల్లంపల్లి ఈశ్వరరావును పోలీసులు అరెస్టు చేయగా, అది కేవలం 420 కేసు, చీటింగ్ కేసు మాత్రమే అని మాజీ ఎమ్మెల్యే గణేష్ వ్యాఖ్యానించారని దళిత సేవా పరిరక్షణ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు యాదగిరి దాసు అన్నారు. గత ప్రభుత్వం లో ఇద్దరు తాగిన మత్తులో జరిగిన గొడవను పార్టీ గొడవగా మార్చి, ఆరుగురు దళితులపై అన్యాయంగా కేసులు పెట్టి రౌడీషీటర్‌గా ప్రకటించి జైలుకు పంపిం చింది మీరే కాదా? అని దాసు మాజీ ఎమ్మెల్యే గణేష్‌ను ప్రశ్నించారు. "ఒక దళితుడు, దళితుడినే మోసపోయేలాగా మీరు వ్యవహరిస్తున్నారు. డాక్టర్ సుధాకర్ ని మాస్క్ అడిగిన పాపానికి తప్పుడు కేసులు పెట్టి, చివరికి ఆయన చనిపోవడానికి కారణం మీరే కాదా? మీ ప్రభుత్వ హయాంలో దళితుల భూములు లాక్కున్నది మీరే కదా?" అని దాసు విమర్శించారు. అల్లంపల్లి ఈశ్వరరావు ఉద్యోగాలు ఇస్తానని చెప్పి అనేక మందిని మోసం చేశాడని, చాలా మంది త్వరలో ముందుకు వచ్చి అతనిపై కేసులు పెడతారని పేర్కొన్నారు. ఇదే విధంగా మీ పార్టీకి చెందిన పలువురు నాయకులు కూడా ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేశారని, రానున్న రోజుల్లో వారిపై కూడా కేసులు నమోదవుతాయని దాసు హెచ్చరించాడు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

పార్వతిపురం రూరల్, మార్చి 2, మేజర్‌న్యూస్



మహిళలు తమ తమ శక్తిని బయట ప్రపంచానికి తెలియజేయాలని అన్ని రంగాల్లో వారి ప్రతిభను చూపాలని రూరల్ ఎస్సై సంతోషి అన్నారు. అంతర్జాతీయ మహిళల దినోత్సవం వేడుకల్లో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని కవిటి భద్ర గ్రామంలో గల కస్తూరిబా పాఠశాలను సందర్శిం చారు. ఈ సందర్భంగా అక్కడ చదువుతున్న బాలికలతో మమేకమయ్యారు బాలిక విద్య కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయని ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని సూచించారు .బాల్యవివాహాలు నిర్మూలించాలని చదువుకే ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

## పలాసలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

### జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు వెంకన్న చౌదరి

పలాస, మార్చి 2, మేజర్‌న్యూస్




పలాసలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తామని శ్రీకాకుళం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకన్న చౌదరి అన్నారు.ఈ సందర్భంగా స్థానిక ఎంఎల్ఏ కార్యాలయంలో ఆదివారం సర్వసభ్య సమా వేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. గ్రామ క్రీడలకు ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.కబడ్డీ అత్యంత ప్రత్యేకమైన క్రీడ అని పేర్కొన్నారు.రాబోయే మే నెల 16,17,18 తేదీల్లో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తామని,కబడ్డీ క్రీడకు మంచి గుర్తింపు వచ్చేలా కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారుతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి చిరంజీవి,జాయింట్ సెక్రటరీ రాపాక అప్పలస్వామి తోపాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

పార్వతిపురం రూరల్, మార్చి 2, మేజర్‌న్యూస్



మహిళలు తమ తమ శక్తిని బయట ప్రపంచానికి తెలియజేయాలని అన్ని రంగాల్లో వారి ప్రతిభను చూపాలని రూరల్ ఎస్సై సంతోషి అన్నారు. అంతర్జాతీయ మహిళల దినోత్సవం వేడుకల్లో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం మండలంలోని కవిటి భద్ర గ్రామంలో గల కస్తూరిబా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ చదువుతున్న బాలికలతో మమేకమయ్యారు బాలిక విద్య కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాయని ప్రతి ఒక్కరూ చదువుకొని ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని సూచించారు. బాల్యవివాహాలు నిర్మూలించాలని చదువుకే ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

## వైసిపి సీనియర్ నాయకులు వాకాడ నాగేశ్వరరావును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు



సీతానగరం, మార్చి 2, మేజర్‌న్యూస్

మండలం వైఎస్సార్సీపీ సీనియర్ నాయకుడు, జెడ్పీ మాజీ చైర్మన్ వాకాడ నాగేశ్వరరావును మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో కలిసి ఆదివారం పరామర్శించారు. ఇటీవల ఆనారోగ్యానికి గురై విశాఖ ఆస్ప త్రిలో నాగేశ్వరరావు వైద్యం పొందారు. ఆయన ఆరోగ్యం కుదుటపడడంతో ఇటీవల స్వగ్రామం బూర్జకు వచ్చారు అన్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నేడు వారి నివాసానికి వెళ్లి కలుసుకుని యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వాకాడ నాగేశ్వరరావును పరామర్శించిన వారిలో వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బలగ శ్రీరాములు నాయుడు, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు ఆర్వీ, స్థానిక సర్పంచ్ గుజ్జల దాసు, సీనియర్ నాయకులు పోల బలరాం నాయుడు తదితరులు ఉన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

### మహిళా సాధికార వారోత్సవాల్లో భాగంగా పలు కార్యక్రమాలు -మన్యం జిల్లా ఎస్పి ఎస్ వి మాధవరెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమాలు -పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఏ బాబ్జిరావు వెల్లడి



గరుగుబిల్లి,మార్చి 2, మేజర్‌న్యూస్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా సాధికార వారోత్సవాల్లో భాగంగా ఆదివారం సంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆటల పోటీలను నిర్వహించారు. ఈమేరకు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో హెడ్ కానిస్టేబుల్ ఏ బాబ్జిరావు ఆధ్వ ర్యంలో మహిళలకు ఆటల పోటీల ను నిర్వహించారు. ఇందులో విజేత లుగా నిలిచిన వారికి బహుమతు లను అందజేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో హెడ్ కానిస్టే బుల్ ఏ బాబ్జీరావు మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్ పి ఎస్ వి మాధవ్ రెడ్డి నేతృత్వంలో పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో పలు కార్యక్రమాలను నిర్వ హించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బం ది పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ శాఖలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### మహిళా సాధికార వారోత్సవాల్లో భాగంగా విద్యార్థినులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు -పార్వతీపురం మన్యం జిల్లా పోలీసులు

పార్వతీపురం, మార్చి 2, మేజర్‌న్యూస్

మహిళా భద్రతే ప్రాధాన్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి యొక్క ఉత్తర్వుల పై, డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఐపిఎస్., ఆదేశాల మేరకు మార్చ్ 8 వ తేదీన జరగబోవు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్. నేతృత్వంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా సాధికార వారోత్సవాల్లో భాగంగా ఆదివారం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో గల గర్ల్స్ వెల్ఫేర్ హాస్టల్స్,స్కూల్స్ ను సంబంధిత పోలీసు అధికారులు సందర్శించి, సైబర్ క్రైమ్, పోక్సో,గుడ్ అండ్ బ్యాడ్ టచ్, బాల కార్మిక చట్టాలు, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలు, ఆకతాయిల వేధింపుల ర్యాగింగ్ నుండి రక్షణ, సామాజిక మాధ్యమాల వినియోగం వంటి పలు మహిళా సంబంధిత నేరాలపై అవగాహన కార్యక్రమములు నిర్వహించారు.అనంతరం విద్యార్థినులకు మ్యూజికల్ చైర్స్, పరుగు పందెం, పాటల పోటీలు, ముగ్గుల పోటీలు,కబడ్డీ,వాలీ బాల్,కోకో,క్యారం బోర్డు, నృత్య పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా విద్యార్థినులకు పోలీసులు లేదా పోలీస్ స్టేషన్ల పై వున్న అభద్రతాభావం తొలగిపోయి, వారికి ఏమైనా సమస్యలు వుంటే ఆ సమస్యలను స్నేహపూర్వక వాతావరణంలో పోలీసు అధికారులకు సులభంగా తెలియజేసేందుకు అవకాశం వుంటుందని, తద్వారా వారి భద్రతకు మరింత మెరుగైన చర్యలు తీసుకునేందుకు అవకాశం వుంటుందని ఈ సందర్భంగా పోలీసు అధికారులు తెలియజేశారు.



## నూతన ఆలయంలో కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట

రావికమతం, మార్చి 2, మేజర్‌న్యూస్



మండల కేంద్రంలో ఆదివారం శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి నూతన ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట అత్యంత వైభవంగా జరిగింది. ఎక్కడ బ్రాహ్మణ వీధిలో నిర్మించిన ఆలయంలో రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఆగమ శాస్త్ర ప్రకారం అమ్మవారి విగ్రహంతో పాటు ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. అంతకముందు అవివాహిత హెూమం, వేద ఆశీర్వచనం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## బ్యాచ్‌లో శిక్షణ చేసిన ఉపాధ్యాయులు అపూర్వ కలయిక

### 50 సంవత్సరాల తర్వాత కలిసిన ఆనందం, ముచ్చట్లు

భీమునిపట్నం, మార్చి 2, మేజర్‌న్యూస్



50 సంవత్సరాలు క్రితం భీమిలి డైట్ లో 1975-76 సంవత్సరం ఉపాధ్యాయ శిక్షణ చేసిన ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు చేసి పదవి విరమణ పొందిన పూర్వ విద్యార్థులు అపూర్వ కలియిక వారి ఆనందం కలిగించాయి. భీమిలి సాయిసదనం లో ఆదివారం టి. భీమారావు ఆధ్వర్యంలో 50 మంది కలిశారు. ఈ అపూర్వకలియకకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర టిడిపి కార్యదర్శి గంటా నూకరాజు, బొట్టా ఈశ్వరరావు మాట్లాడుతూ తమ సర్వీస్ లో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయికి తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు 50 సంవత్సరాలు తర్వాత కలవడం మధురాను భూతి గా చేప్పారు. ప్రముఖ న్యాయవాది కోట మల్లికార్జున రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు విద్యార్థులు హృదయాలలో సుస్థిర స్థానం పొందుతారని ఇంతమంది సీనియర్ ఉపాధ్యాయులు కలియక అద్భుతమైనది అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గంటా నూకరాజును కోట మల్లికార్జున రావు ను సత్కరించారు. నర్సీపట్నం కు చెందిన వి. గజ్జిలమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సభలో పొట్ట కృష్ణ, సాంబశివరావు, డి. పోల్లిరాజు, ఎస్. పీరుబాబు, కె. సన్యాసినాయుడు, ఏం. వరలక్ష్మి, కాదంబరి పద్మ, తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు వారు చదువుకున్న డైట్ ను సందర్శించారు. టి. భీమారావు ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందజేశారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులు భీమిలి అందాలను తిలకించారు.

## అనకాపల్లి జిల్లా ట్రెజరీ ఉద్యోగుల జిల్లా సంఘం ఎన్నికలు .. అధ్యక్షునిగా వెంకటేష్

అనకాపల్లి ప్రతినిధి, మార్చి 2, మేజర్‌న్యూస్



జిల్లాలో ట్రెజరీ ఉద్యోగుల కార్యవర్గ ఎన్నికలు విశాఖపట్నంలో గల పెన్షనర్స్ అసోసియేషన్ భవనంలో ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా యు వెంకటేష్, జిల్లా కార్యదర్శిగా వి.సింహాచలం నాయుడు, జిల్లా ట్రెజరర్‌గా వై వెంకటేష్, సహాధ్యక్షులుగా పి.రాజేష్ కార్యనిర్వహక కార్యదర్శిగా షేక్ మదీనా షరీఫ్, ఉపాధ్యక్షులుగా వి కారుణ్య భారతి, పి చిన్న ఈశ్వరరావు, సుధాలు, కార్యదర్శులుగా ఎన్ భాను ప్రకాష్, బి రాజేష్, ఎం సత్య భాను లు ఏకగ్రీవంగా ఎన్నికైన అయినట్లుగా ఎన్నికల అధికారి ఎస్. కొండలరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలు కూడా అందజేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ఏ పి టి ఏ ఎస్ ఏ కు ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను అధికారులు తోటి ఉద్యోగులు అభినందించారు.

## విహారయాత్రతో మహిళా పోలీసులకు మానసిక ప్రశాంతత : డీఎస్పీ శ్రావణి

### బొజ్జన్నకొండ వద్ద ఘనంగా మహిళా సాధికారత వారోత్సవాలు

అనకాపల్లి, మార్చి 2, మేజర్‌న్యూస్



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని "మహిళా సాధికారత వారోత్సవాలు" బొజ్జన్నకొండ వద్ద జిల్లా పోలీసులు ఘనంగా నిర్వహించారు. బొజ్జన్న కొండ వద్ద మహిళా పోలీసు కుటుంబ సభ్యులతో విహారయాత్ర జరిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించు కుని జిల్లా పోలీసు అధికారులు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సూచనల ప్రకారం మార్చి 1వ తేదీ నుండి జిల్లాలో 'మహిళా సాధికారత వారోత్సవాలు' నిర్వహించబడుతున్నాయని, మార్చి 8వ తేదీ వరకు కొనసాగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మహిళల హక్కులు, సమానత్వం, భద్రత, రక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు, మహిళల శక్తిని, మానసిక స్థైర్యాన్ని, స్వీయ రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. అందులో భాగంగా ఆదివారం అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి ఆధ్వర్యంలో మహిళా పోలీస్ కుటుంబ సభ్యులతో బొజ్జన్నకొండ వద్ద విహారయాత్ర నిర్వహించారు. ఈ విహారయాత్రలో భాగంగా ఆటల పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పని ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత పెరుగుతుందని, ఇందులో మహిళా పోలీసులు వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని పాటలు పాడి, నృత్యాలు చేస్తూ ఆనందంగా గడిపి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు విజయ్ కుమార్, అశోక్ కుమార్, స్వామి నాయుడు, వెంకటనారాయణ, ఎస్ఐలు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, రాములమ్మ, అలాగే పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేసే వారికి గుర్తింపు లభిస్తుంది..

### ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్ ఎస్ నాయుడు. ఉద్యోగ విరమణ పొందిన డ్రైవర్లకు సన్మానం

పలాస, మార్చి 2, మేజర్‌న్యూస్



ప్రభుత్వ శాఖలలో పనిచేసే ఉద్యోగులు అంకిత భావంతో పనిచేస్తే వారికి ఎళ్ళవేలలా గుర్తింపు లభిస్తుందని పలాస ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్ ఎస్ నాయుడు అన్నారు.పలాస ఆర్టీసీ డిపో బస్ డ్రైవర్లుగా పనిచేస్తు ఆదివారం పదవీ విరమణ పొందిన సందర్భంగా వారిని ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్ఎస్ నాయుడు, ఎస్సై సంతోష్ కుమార్ డిపో ఆవరణలో ఘనంగా సోమవారం సన్మానించారు.ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన కోళ్ల ఉమామహేశ్వరరావు నాగమణి,ఇంటి వెనుక.శ్యామ్ బాలమణి దంపతులకు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ నీతి నిజాయితీలతో పనిచేసి ప్రజల మన్ననలను పొందిన పై ఇరువురు ఉద్యోగులను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.విధి నిర్వహణలో అనేక ఆటుపోట్లు ఉన్నప్పటికీ, అలాగే వ్యక్తిగత సమస్యలు ఉన్నప్పటికీ విధి నిర్వహణలో తాము నమ్ముకున్న ఉద్యోగాన్ని దైవంగా భావించి పని చేసి పలాస ఆర్టిసి డిపో అభివృద్ధికి కృషి చేసినందుకు డిపో మేనేజర్ వారిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ కార్యదర్శి సిహెచ్ వెంకటరావు, డిపో అధ్యక్షులు ఎంఏ రాజు,సిఐ సంతోష్ నాయుడు,డిపో మేనేజర్ ఆర్ఎస్ నాయుడు, డిపో కార్యదర్శి ఏడి కుమార్ తోపాటు సన్మాన గ్రహీతల కుటుంబ సభ్యులు, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి పురాతన రామాలయంలో ఘనంగా విగ్రహా ప్రతిష్ట

భీమునిపట్నం, మార్చి 2, మేజర్‌న్యూస్



భీమిలి గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ ఆలయ ప్రాంగణంలో పురాతనమైన శిథిలమైన రామాలయంలో చింతాడ పాల్గున రావు, రేవతి దంపతులు ఆదివారం నిర్మించిన విగ్రహ ప్రతిష్ట ఎంతో వైభవంగా జరిగింది. పాలరాతితో రాజ స్థాన్లో చేయించిన విగ్రహాలు ప్రతిష్ట ఆలయం సుందరంగా నిర్వ హించారు. ఆలయ పునర్నిర్మాణంలో గుగ్గిళ్ల గురునాధ గుప్తా, విజయలక్ష్మి, ఎస్.శ్రీకాంత్, శ్రావణి, కుసుమంచి వెంకట రాజేష్, సౌమ్య, గూడూరు లక్ష్మి నారాయణ, శ్రీలక్ష్మి దంపతులు సహకరించారు. ఆది ఆంధ్ర యువ జన సంఘం సభ్యులు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆలయ పునర్నిర్మాణంలో సహకరించిన చౌదరి సత్యరాజు, గుడివాడ రామారావు, గుర్ల అప్పారావు, పల్ల%శీ%టి రామకృష్ణ కుమార్, కందుల గున్నరాజు, సరస్వతి రామకృష్ణ రెడ్డి, సింహ గిరీష్ కుమార్, జయమ్మ, ఎస్. ఆనందరావు మాస్టర్, మైల్లపల్లి షణ్ముఖరావు, ముమ్మిడిశెట్టి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ స్కూల్ భవన నిర్మాణాన్ని ఆపాలని హైకోర్టు స్టే

గాజువాక, మార్చి 2, మేజర్‌న్యూస్



ఉడా కాలనీ వినాయకనగర్‌లో ఉన్న ఆదర్శ స్కూల్‌కు అదే కాలనీలో మరో స్థలంతో పాటు భవన నిర్మాణానికి వీఎంఆర్డీఏ కటాయించడంపై ఏపీ హైకోర్టు స్టే జారీ చేసింది. ఉడా లే అవుట్లో ప్రజలకు ఉపయోగపడే వాటికోసం కేటాయించిన సుమారు 1.52 ఎకరాల స్థలాన్ని వీఎంఆర్డీఏ ఓ ప్రైవేట్ సంస్థకు కేటాయిం చడంపై కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు హైకోర్టును ఆశ్రయించారు. కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పెట్టిన పిటిషన్ పరిశీలించిన హైకోర్టు ప్రజల అవసరాల నిమిత్తం కేటాయించిన స్థలాన్ని ప్రైవేట్ సంస్థలకు కేటాయిండం తగదని, వీఎంఆర్డీ జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, ప్రజలు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ప్రాథమిక విచారణ చేసిన హైకోర్టు వీఎంఆర్డీఏ జారీ చేసిన ఉత్తర్వులను తాత్కాలికంగా రద్దు చేసింది. ప్రజల ఉపయోగార్థం కేటాయించిన స్థలాలను ఇతర అవసరాలకు ఉపయోగించరాదని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడంతో ఆ తీర్పు ఆధారంగా వీఎంఆర్డీఏ ఆదర్శ స్కూలుకు కేటాయించిన స్థలాన్ని భవన నిర్మాణాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తూ హైకోర్టు స్టే జారీ చేసింది. తదుపరి విచారణను ఈనెల 20వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.